

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 336 | ది. 24-3-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 336 | Date : 24-3-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## సంఘసంస్కర్త దొమ్మేటికి వెంకటరెడ్డికి ఘన నివాళులు...



– మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** శెట్టిబలిజ జాతి మేలిమిరత్నం, నిత్యస్ఫూర్తి, సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. సమాజంలో అన్ని వర్గాలకు విద్యను అందించాలని, ఐక్యతగా ఉండాలని, జాతి గౌరవాన్ని పెంచాలని అనునిత్యం పరితపించిన వ్యక్తి దొమ్మేటి వెంకటరెడ్డిగారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని నెలకొల్పి, తద్వారా జాతి అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కోలుసు పార్థసారథి నివాళి అర్పించారు.

# ఎల్పీజీ నుంచి పీఎన్జీకి మారేలా యాక్షన్ ప్లాన్

- శ్రీకాకుళం-కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణకు చర్యలు
- ఈ నెల 26వ తేదీ కల్లా పంట నష్టంపై నివేదిక ఇవ్వండి
- ఏఐ ఇంటిగ్రేషన్‌తో మెరుగైన ప్రజా సేవలకు ఆస్కారం
- ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు



**అమరావతి,మార్చి 23 (వార్తాప్రభ) :** ప్రస్తుతం ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లడమే సరైన పరిష్కారమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ), విద్యుత్ పరికరాల వినియోగం పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాలతో తలెత్తిన పంట నష్టంపై సోమవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణ కోసం 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ 60 వేల మంది వినియోగదారులు మాత్రమే కనెక్షన్లు పొందారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే దీనిని 100 శాతం వినియోగించుకునేలా చూడటంతో పాటు, జిల్లాకు కనీసం 10 వేలకు తగ్గకుండా నూతన కనెక్షన్లు ఇవ్వాలంటూ సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. శ్రీకాకుళం – కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణపై కేంద్ర మంత్రికి లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌కు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వచ్చే కేబినెట్ సమావేశానికి 'నేచురల్ గ్యాస్ పాలసీ ఫర్ ప్రమోషన్ ఇన్ కమర్షియల్ సెక్టార్' విధానాన్ని తీసుకురావాలని చెప్పారు. గ్యాస్ సంక్షోభం విద్యుత్ రంగానికి ఒక అవకాశమని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటివి ప్రత్యామ్నాయ వనరుగా వినియోగించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు, ఆస్పత్రులు, అంగన్వాడీలు, అన్న క్యాంటిన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. మరోవైపు గత ఐదు రోజులుగా గృహావసరాల కోసం రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. అటు అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో సంభవించిన పంట నష్టం ప్రాథమిక వివరాలపైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. ఈ నెల 26వ తేదీ కల్లా పంట నష్టం అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయంలో జీఎస్డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరగడంతో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలన్నారు.

**ఏఐ సాయంతో తిరుమలలో పెరిగిన దర్శనాలు..** టెక్నాలజీ వినియోగించడంతో అన్నింటా మంచి ఫలితాలు వస్తున్నాయని... దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యనే నిదర్శనమని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఏఐ సాయంతో తిరుమలలో క్యూలైన్లు, భక్తుల రద్దీ... నిర్వహణ వల్ల నిరీక్షణ సమయం తగ్గిందని, దీంతో 20 శాతం వరకు భక్తులు అదనంగా దర్శనాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఇప్పుడు కొండపై ప్రసాదం బావుంది, దర్శనం బావుంది, శ్రీవారి సేవకులు, భక్తుల్లో సంతృప్తి పెరిగిందని అన్నారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా తిరుమల ప్రసాదాల్లో న్యూట్రిషనల్ విలువలు, పదార్థాల క్వాలిటీ చెక్ చేస్తున్నామని, దీంతో భవిష్యత్‌లో కల్తీకి ఆస్కారం ఉండదని సీఎం అన్నారు. ఇదే తరహాలో మిగిలిన శాఖలు మెరుగైన ప్రజా సేవలకు ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీ టీవీ లాంటి వివరాలతో త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో డ్రోన్ల వినియోగంపైనా అధ్యయనం జరపాలన్నారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ శాఖలు అవేర్, డేటా వినియోగం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేలా చూడటం కీలకమన్నారు. ఈ సమావేశానికి మంత్రులు కొలుసు పార్థ సారధి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

# ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా దేశ చరిత్రలోనే చారిత్రకం

- ఇందిరమ్మ రాజ్యంలో ఉద్యోగుల క్షేమమే మా ప్రాధాన్యత
- అసెంబ్లీ హాల్‌లో విద్యుత్ ఉద్యోగ బాధిత కుటుంబాలకు రూ. కోటి చెక్కులు పంపిణీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి 23 (వార్తాప్రభ) :** దేశ చరిత్రలోనే ఇదొక చారిత్రక కార్యక్రమమని, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం ఇలాంటి పథకం దేశంలో మరెక్కడా లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ మంత్రిమండలి ఉద్యోగుల క్షేమం కోసం ఆలోచన చేసి, క్యాబినెట్‌లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నామని ఆయన వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలకు సోమవారం అసెంబ్లీ హాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూ. కోటి చొప్పున ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు దురదృష్టవశాత్తు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందని, యజమానిపై ఆధారపడిన జీవితాలు తారుమారవుతున్న తీరును తాము గమనించామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో పనిచేస్తున్న ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి ఇలాంటి నిస్సహాయ స్థితి రాకూడదన్న మానవీయ ఆలోచనతోనే, దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 1.20 కోట్ల భారీ ప్రమాద బీమాను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ప్రమాద బీమా పథకం ద్వారా విద్యుత్ సంస్థల్లోని 51 వేల మందికి పైగా, సింగరేణి సంస్థలోని 41 వేల మంది, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు 7.57 లక్షల మంది కుటుంబాల్లో ఈ పథకం భరోసాను కల్పిస్తుందని వివరించారు. ?ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యుత్ ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సింగరేణి, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో సంస్థల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ పథకాన్ని ఇప్పటికే ప్రారంభించామని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. ఈ క్రమంలోనే దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో అసిస్టెంట్ లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తూ 2025 అక్టోబర్ 10న మరణించిన వరుస సురేష్, అలాగే మహబూబ్ నగర్



సర్కిల్ సివిల్ విభాగంలో ఆర్టిజన్ గా పనిచేస్తూ 2025 ఏప్రిల్ 19న మరణించిన ముక్తార్ బేగ్ కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున బీమా చెక్కులను అందజేసి ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన వీరి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఒక కుటుంబంలో ఆదాయం తెచ్చే వ్యక్తి అకస్మాత్తుగా దూరమైతే ఆ కుటుంబం పడే మానసిక వేదనతో పాటు వారు ఎదుర్కొనే ఆర్థిక విపత్తు వర్ణనాతీతమని, ఆ అభద్రతాభావం ఏ ఒక్క తెలంగాణ బిడ్డకూ ఉండకూడదన్నదే ప్రభుత్వ సంకల్పమని ఆయన వివరించారు. ప్రపంచంలోని ఏ అభివృద్ధి చెందిన దేశానికీ సాధ్యం కాని రీతిలో ఒక మహత్తర జీవిత బీమా పథకాన్ని ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టామన్నారు. సామాజిక అంతరాలతో సంబంధం లేకుండా పేద, మధ్యతరగతి, ధనిక అనే తేడా చూడకుండా రాష్ట్రంలోని కోటి 15 లక్షల కుటుంబాలకు, ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల చొప్పున రక్షణ కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని' అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్, అజారుద్దీన్, ఎనర్జీ సెక్రెటరీ నవీన్ మిట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్ ఏపీ తలరాతనే మార్చేసింది: నారా లోకేశ్

**అమరావతి, మార్చి 23 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి. కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# "సంక్షేమ రథసారథి" జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ షా కు జర్నలిస్టుల ఘన సత్కారం

- జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోండి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ను కోరిన ఏపీఎంపీఏ నాయకులు





**విజయవాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడంతో పాటు నగరంలో జర్నలిస్టులకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఏపీఎంపీఏ) ప్రతినిధులు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నగర, జిల్లా అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, బొడ్డు విజయ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షుడు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాఖమూరి మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేమినేని వెంకటరమణ, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య తో పాటు నగర, జిల్లా నాయకులు కలెక్టర్‌ను కలిసి రెండు మెమోరాండంలను సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోనే అత్యధికంగా అక్రిడిటేషన్లను పారదర్శకంగా నిర్వహించి అందజేసినందుకు కలెక్టర్‌కు శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ సేవలను ప్రశంసించారు. వినతిపత్రాల్లో ప్రధానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్, నివాస స్థలాలు, బ్యాంకు రుణాలపై సబ్సిడీలు కల్పించడంతో పాటు నగరంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా ప్రెస్ క్లబ్ భవనం ఏర్పాటు చేయాలని స్పష్టంగా కోరారు. జర్నలిస్టులు సమావేశాలు, చర్చలు, వృత్తి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రెస్ క్లబ్ ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరంలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని సూచించారు. జిల్లాలో సుమారు 2000 మంది పైగా జర్నలిస్టులు ఉన్నప్పటికీ వారికి తగిన సదుపాయాలు అందడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్టులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వేల్పుల ప్రశాంత్,కోటా రాజా నాయకులు మల్లి, శ్రీధర్, ఎన్ శ్రీనివాసరావు,ఏం.ప్రభాకర్ రావు, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు మరకాల గోపి, ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశ్, కోశాధికారి మల్లెల శ్రీనివాసరావు, మెటికల శ్రీనివాసరావు, తోట ప్రసాద్,రవి, కృష్ణారెడ్డి, వైడీపీ రెడ్డి, ఎస్‌కే వలి, శ్రీధర్ రాజా, మల్లి సర్వేశ్వరరావు, మైలవరం నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ పామర్తి సత్య, కార్యదర్శి మల్లాది తిరుపతిరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ మన్నే సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.


## గ్రామ పంచాయితీ కార్యాలయం, కోలవెన్ను
## టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. /2026** **తేది. 20.03.2026**

కృష్ణాజిల్లా, కంకిపాడు మండలం, కోలవెన్ను గ్రామ పంచాయితీలో కార్యాలయము నందు ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను వ్యక్తుల సేవలు అవసరమైయున్నందున కాంట్రాక్టు లేబర్ పద్ధతిపై ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు రోజువారీ వేతనము ద్వారా పనులు చేయుటకు ది.26-03-2026న ఉదయం 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు టెండర్లు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు స్వీకరించబడి. అదే రోజు మధ్యాహ్నం 02.00గంటల హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తి కలవారు ఈ దిగువ తెలిపిన పోస్టులకు టెండర్లు దాఖలు చేసుకొనగలరు.

**షెడ్యూలు**

| వ.నెం | పని వివరం | ధరావత్తు |
|---|---|---|
| 1) | మెయిన్ విలేజ్ నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీం నిర్వహణ కం ఎలక్ట్రీషియన్ పనికి | రూ.1000/- |
| 2) | దళితవాడ నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీం నిర్వహణ | రూ.1000/- |
| 3) | మాదాసువారిపాలెం నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీం నిర్వహణ | రూ.1000/- |
| 4) | క్రిస్టియన్ పేట నందు పి.డబ్ల్యు.ఎస్. స్కీం నిర్వహణ కం ఎలక్ట్రీషియన్ పనికి | రూ.1000/- |
| 5) | పి.డబ్ల్యు.ఎస్. పైపులైనుల ఫిట్టర్ పనికి | రూ.1000/- |
| 6) | స్వీపరు పనికి (మగవారు-6గురు) (ఆడవారు-4గురు) ఒక్కొక్కరికి | రూ.1000/- |
| 7) | మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ పనికి | రూ.1000/- |
| 8) | ట్రాక్టర్ డ్రైవర్ పనికి (ట్రాక్టర్ + ట్రక్ లైసెన్సు కలవారు మాత్రమే) & స్వీపరు పనికి | రూ.1000/- |

**గమనిక :**

1. గతంలో పని చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల లభ్యతను బట్టి జీతములు ఇవ్వబడును.
3. టెండర్ షరతులు మరియు ఇతర వివరములు గ్రామ పంచాయితీ పనివేళలయందు తెలుసుకొనవచ్చును.
4. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏ కారణం చేతనైనను టెండరు రద్దు చేయుటకు పంచాయితీ కార్యదర్శి వారికి కలదు.
5. వ్యక్తిగత టెండర్లు మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడవు.

**సం/- శ్రీ చోరగుడి సురేష్ కుమార్**
**సర్పంచ్**
**గ్రామ పంచాయితీ ,కోలవెన్ను**
**కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా**

**సం/- శ్రీ ఎం.కె. మోహన్**
**కార్యదర్శి**
**గ్రామ పంచాయితీ ,కోలవెన్ను**
**కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా**



**దేవదాయ - ధర్మదాయ శాఖ**

## చేపల చెరువు లీజు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ – ధర్మదాయ శాఖ, కృష్ణాజిల్లా, నందివాడ (మండలం), దండిగానపూడి గ్రామములో గల **శ్రీ ధర్మచెరువులు** కు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములు కలిగిన ఈ క్రింది పేర్కొన్న షెడ్యూలు దాఖలా మొత్తం య.**10-00** సెంట్లు చేపల చెరువులయందు చేపలు వేసి పెంచుకొనుటకుగాను లైసెన్స్ లీజు హక్కు ది.**31-3-2026** తేది నుండి ది.**30-3-2029** వరకు అనగా 3 సంవత్సరములు లీజు కాలపరిమితికి గాను ది.**30-3-2026** తేది సోమవారం ఉదయం **11:00** గంటలకు **దండిగానపూడి గ్రామంలో పంచాయతీ ఆఫీసువద్ద** దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యనిర్వహణాధికారిచే బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

| వ. నెం. | చెరువు వున్న గ్రామము | ఆర్.ఎస్. నెం. | విస్తీర్ణం | ధరావత్తు | లీజు కాలము |
|---|---|---|---|---|---|
| 1 | దండిగానపూడి | 187/101ఎ | 5-00 | 50,000 | ది. 31-3-2026 నుండి ది. 30-3-2029 వరకు 3 సం॥లు |
| 2 | దండిగానపూడి | 187/101 | 5-00 | 50,000 | |
| | | | **10-00** | | |

**ముఖ్యమైన షరతులు**

1. ఈ వేలంపాట దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఉత్తర్వులకు లోబడి జరుగుచున్నది.
2. పాటను ఏ కారణంచేతనైన నిలుపుదల చేయుటకు వాయిదా వేయుటకు అధికారులకు అధికారము కలదు. రెవెన్యూ దేవదాయశాఖ జి.ఒ.నెం. 426 తేది. 9-11-2015 ప్రకారము ప్రతి సంవత్సరము 10% పెంపుదల ప్రకారము పాట మొత్తం చెల్లించు నిర్ణయం.
3. పాటదారుడు రూ. 50,000/-లు ధరావత్తుగా చెల్లించి రూ. 5,00,000/- కిమ్మత్తు గల ఏదైనా స్థిరాస్థి ఒరిజినల్ దస్తావేజులతో పాటు వారియొక్క ఆధార్ కార్డు నకలు సమర్పించి పాటనందు పాల్గొను నిర్ణయం.
4. పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుడు హెచ్చుపాట మొత్తమును చెల్లించి తగు రశీదు పొందు నిర్ణయం. అట్లు చేయని యెడల హెచ్చుపాటదారుని ధరావత్తు అపరాధ రుసుం క్రింద సంస్థ పేరున జమచేసుకొని తిరిగి వేలంపాట నిర్వహించబడును.
5. హెచ్చుపాటదారుడు ప్రతి సంవత్సరము ముందస్తుగా పాట మొత్తంను చెల్లించు నిర్ణయము.
6. పాట పూర్తి అయిన వెంటనే హెచ్చుపాటదారుని ధరావత్తు తప్ప మిగిలిన ధరావత్తులు తిరిగి ఇవ్వబడును. హెచ్చుపాటదారుడు రెవెన్యూ శిస్తును సంస్థ పేరున పాటదారే చెల్లించు నిర్ణయం.
7. సంస్థకు బకాయిలు వున్నవారు వేలం పాటనందు పాల్గొనుటకు అనర్హులు.

మిగిలిన పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.

ఇట్లు

**సం॥ పోలవరపు వెంకట మురళి** బి.ఎ.
కార్యనిర్వహణాధికారి,
శ్రీ ధర్మ చెరువులు, దండిగానపూడి గ్రామము
నందివాడ మండలం, కృష్ణాజిల్లా

దండిగానపూడి
తేది : 16-03-2026





# అక్క చెల్లెమ్మలకు అవ్వ తాతలకు అన్నతమ్ములకు గుర్తుకొస్తున్నాయి



**విస్సన్నపేట,మార్చి 23 (వార్తాప్రభ) :** అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ము లకు అవ్వ తాతలకు కులమత రాజకీయాల కతీతంగా తాను ముఖ్యమ ంత్రిగా జగనన్న ఇచ్చిన పథకాలు ప్రతి ఒక్కరికి గుర్తుకొస్తున్నాయని లీగల్ సెల్ వైసిపి జిల్లా కార్యదర్శి సిరసాని ప్రకాష్ అన్నారు. వైయస్ జగన్మోహన రెడ్డి పరిపాలనకు ఇతర ప్రభుత్వాల పరిపాలనకు వ్యత్యాసం ఉన్నదని 20 24 ఎన్నికలకు ముందు ఏలూరు బహిరంగ సభలో తాను ఇవ్వగలిగిన పథకాలే చెబుతానని జగనన్న చెప్పారని మాట చెప్పాడంటే చేస్తాడని అన్నారు. బాణాలు అంకుశాలు జగనన్న ని ఏమీ చేయలేవని నోరు పట్టని మాటలు అన్న వాళ్ళందరూ తెర మరుగు అవుతూనే ఉన్నారన్నారు. రాబోయే గ్రామపంచాయతీ మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి మున్సిపాలిటీ కార్పొరేషన్ ల ఎన్నికలు ప్రస్తుత ప్రభుత్వ పాలనకు రెఫరండం అని చెప్పారు. క్యాలెండర్ ముందు పెట్టుకుని అవ్వ తాతలు అక్క చెల్లెమ్మలు అన్నదమ్ములు నెలలో వారీగా పేజీలు తిరగవేస్తూ చూస్తున్న సమయంలో వైసీపీ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం ఆనాడు సచివాలయ వ్యవస్థ అనుసంధానంగా గ్రామ వాలంటీర్ల సహాయ సహకారాలతో అందించిన పథకాలు గుర్తుకొస్తు న్నాయని పలువురు అంటున్నారని తెలియజేశారు.

## రిటైల్ జ్యువెల్లర్ సర్కిల్ ఆఫ్ ఎక్సలెన్స్ సౌత్ 2026లో...

# "ఎమర్జింగ్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్" అవార్డును చేజిక్కించుకున్న "గ్లో బై కీర్తిలాల్స్"



**విజయవాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** హౌస్ ఆఫ్ కీర్తిలాల్స్‌కు చెందిన ఆధునిక సహజ వజ్రాల ఆభరణాల శ్రేణి 'గ్లో బై కీర్తిలాల్స్', రిటైల్ జ్యువెల్లర్ సర్కిల్ ఆఫ్ ఎక్సలెన్స్ సౌత్ 2026లో గౌరవనీయమైన "ఎమర్జింగ్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్" అవార్డును అందుకుంది. బెంగళూరులో నిర్వహించిన ప్రతిష్టాత్మక రిటైల్ జ్యువెల్లర్ ఇండియా ఫోరమ్ సందర్భంగా, ఆభరణాల రంగంలోని ఆవిష్కరణలు మరియు నాణ్యతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ అవార్డును కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్, ఎవిపి రఘునాథ్ స్వీకరించగా, జెమాలజికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అమెరికాకు చెందిన అమిత్ ప్రతిహారి, రిటైల్ జ్యువెల్లర్ ఇండియాకు చెందిన సమిత్ భట్ట అందజేశారు. ఈ సందర్భంగా సూరజ్ శాంతకుమార్, కీర్తి లవర్స్ డైరెక్టర్ కుమార్ మాట్లాడుతూ గ్లో బై కీర్తిలాల్స్ అద్భుతమైన వృద్ధి, సృజనాత్మక డిజైన్ ఆవిష్కరణలు, ఆధునిక వినియోగదారుల ఆకాంక్షలకు బలంగా అనుసంధానమైన ందుకు గుర్తింపు పొందిందన్నారు. ప్రారంభమైనప్పటి నుంచే గ్లో బై కీర్తిలాల్స్, తేలికపాటి రోజువారీ సహజ వజ్రాల ఆభరణాల విభాగంలో తనదైన ముద్ర వేసిందన్నారు. ఆధునిక సౌందర్యాన్ని మెరుగైన హస్తకళతో మేళవించిన డిజైన్లు దీని ప్రత్యేకత. ప్రాప్యత, బహుముఖత, డిజైన్-ఆధారిత కలెక్షన్లపై దృష్టి పెట్టడం ద్వారా యువ, స్టైల్-కాన్షస్ వినియోగదారులతో దీర్ఘకాలిక అనుబంధాన్ని పెంచుకుంది. స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తూ, గ్లో బై కీర్తిలాల్స్ దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాల్లో ఇప్పటికే తొమ్మిది స్టోర్లను నిర్వహిస్తోంది. రిటైల్ పాదముద్రను విస్తరించేందుకు మదురై, చెన్నై (అడయార్)లో కొత్త దుకాణాల ప్రారంభానికి సిద్ధమవుతూ, ఆధునిక వజ్రాల ఆభరణాలను వినియోగదారులకు మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యాన్ని బలపరుస్తోందన్నారు. ఈ గుర్తింపు గ్లో బై కీర్తిలాల్స్ వృద్ధి ప్రయాణంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుంది. ఆవిష్కరణ, కస్టమర్-కేంద్రిత అనుభవాలు, శుద్ధి చేసిన మరియు అందుబాటులో ఉన్న లగ్జరీని అందించాలనే బ్రాండ్ నిబద్ధతను ఇది స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. గ్లో ముందుకు సాగుతూ, కొత్త తరం కోసం రోజువారీ ఎలిగెన్స్‌ను పునర్నిర్వచించడంపై దృష్టి సారించడంతో పాటు, కీర్తిలాల్స్‌కు ప్రతీకగా నిలిచిన విశ్వాసం, నైపుణ్య హస్తకళ వారసత్వాన్ని కొనసాగిస్తోందని చెప్పారు.

# పేదలందరికీ నివేశన స్థలాలు మంజూరు చేయాలి




**తిరువూరు,మార్చి 23 (వార్తాప్రభ) :** సిపిఐ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తిరువూరు తహసిల్దార్ కార్యా లయం ముందు ఆందోళన చేశారు. అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని చెప్పిన కూటమి నాయకులు అధికా రంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని సిపిఐ జిల్లా కార్య దర్శి దోనేపూడి శంకర్ అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు తూము కృష్ణ య్య, నాగుల మీరా, ఎస్ కే సుభాని, ఉదయ్ తదిత రులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా ఖోఖో పోటీలకు ఏ.ఎన్.ఆర్.కళాశాల విద్యార్థి ఎంపిక



**గుడివాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** విజయవాడ పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 17, 18 , మరియు 20వ తేదీలలో కృష్ణా విశ్వవిద్యాలయఅంతర్ కళాశాలలో ఖో ఖో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఏ.ఎన్.ఆర్ . కళాశాల విద్యార్థి సుంకర భరత్ కుమార్ ఎం.బీ.ఏ .మొదటి సంవత్సరం అత్యధిక ప్రతిభ కనబరిచి కృష్ణా విశ్వవిద్యాలయ పురుషుల ఖోఖో టీముకు అర్హత సాధించారని వీరు కృష్ణా విశ్వవిద్యాలయం తరుపున ఈనెల 26 నుంచి 29 వరకు కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరివిశ్వవిద్యాలయం శివగంగోత్రి లో జరిగే సౌత్ జోన్ ఖోఖో పోటీలకు కృష్ణా విశ్వవిద్యాలయం తరఫున ప్రాతినిధ్యం వహిస్తాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి .జె .ఎస్ .కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్ .ఆర్. కే .ప్రసాద్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె. ఎస్ .అప్పారావు , వైస్ ప్రిన్సిపాల్ బి .ఎస్. ఎస్ .పద్మజా ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది భరత్ ను అభినందించారు.

# బాధితునికి వైసీపీ నేత రమణారావు ఆర్థిక సాయం



**అమలాపురం,మార్చి 23 (వార్తాప్రభ) :** ఉప్పలగుప్తం పంచాయతీ బడుగువారి పేటకు చెందిన పండు సూర్య ప్రకాష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో వెన్నెముక్కకు దెబ్బ తగిలి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సూర్య ప్రకాష్ కు ఆర్థిక సాయం అందించారు. ఫౌండేషన్ సభ్యులచే సూర్య ప్రకాష్ కు వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.సాయం అందించిన రమణారావుకు సూర్య ప్రకాష్ అతని తండ్రి నాగరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పండు చిరంజీవి,కుంచే మోహన్,కుంచే రాజేష్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడుమెల్లి శ్రీను,పరమట రాజేష్,విప్పర్తి రమేష్,పోలినాటి భీమేష్ పాల్గొన్నారు.

# భగత్ సింగ్ వర్ధంతి



**తిరువూరు,మార్చి 23 (వార్తాప్రభ) :** నేటి యువతరం సర్దార్ భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా వ తీసుకోవాలని అఖిలభారత న్యాయవాదుల సంఘం (ఐలు) ఎన్టీఆర్ జిల్లా నాయకులు న్యాయవాది, ఎం. నాగేంద్ర ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 95 వ వర్ధంతి భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తిరువూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తిరువూరు శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. సందర్భంగా నాగేంద్రప్రసాద్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ ఏనాడు తన వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేయలేదని దేశ స్వాతంత్రం కోసం ఉద్యమించి బ్రిటిష్ వాళ్ళ చేతిలో ఉరుకంభం ఎక్కి యువతకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. కులాలకు మతాలకు వ్యతిరేకంగా పోరాడి, సమాజంలో ఉన్న ప్రజలందరూ సమానంగా ఉండాలని, ఎటువంటి దోపి డీకి గురికాకుండా ఉండే సమా జం కోసం ఆయన పరితపిం చాడని, తాను అతి చిన్న వయసులో ఉరి తీయబడిన ఏమాత్రం బాధ పడకుండా ఉరికొయ్యను ముద్దాడిన వ్యక్తి సర్దార్ భగత్ సింగ్ తో పాటు, రాజ్ గురు, సుఖదేవ్ లు అని అన్నారు అమరవీరుల స్ఫూర్తితో డ్రగ్స్, గంజాయి మాఫియా నిర్మూలనకై డ్రగ్స్, నిర్మూలనకై విద్యార్థు లు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాలను అరికట్టి ఆరోగ్యకరమైన సమాజం కోసం పాటు పడాలని పిలుపునిచ్చారు. అనాడు స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో యువత పని చేయాలని కోరారు. గంజాయి ఉత్పత్తిని నివారిం చడంలో ఎక్కడో వైఫల్యం ఉందని అన్నారు. విచ్చలవి డిగా ఇతర రాష్ట్రాల నుంచి వస్తుందని దీని అడ్డుకోవడా నికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్, గంజాయి రహిత సమాజం కోసం అందరం ఐక్యంగా నిలబ డుదాం రండి అని పిలుపునిచ్చారు. వివిధ రాజకీయ పార్టీలో ఉండే డ్రగ్స్, గంజాయి మాఫియా ముఠా లను అన్ని రాజకీయ పార్టీలు బహిష్కరించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్, గంజాయి మాఫియాకు రాజకీయాలు నాయకుల అండ ఉందని అర్థం అవుతుందన్నారు, తెలిపారు. డ్రగ్స్, గంజాయి లంటి సామాజిక రుగ్మతకు వ్యతిరేకంగా అందరూ గోంతుకలపాలని కోరారు. డ్రగ్స్ గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన నెల్లూరు జిల్లాకు చెందిన కే పెంచలయ్య ఈ సందర్భంగా ఆదర్శంగా తీసుకోవాలని వారన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ) నాయ కులు చెరుకు సత్యనారాయ ణ, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు బలగాని వెంకటే శ్వరరావు వాహిని కాలేజ్ డిప్లమా విభాగం ప్రిన్సిపల్ రామిరెడ్డి, విద్యార్థు లు పాల్గొన్నారు.

# 27వ తేదీన జాబ్ మేళా




**అమలాపురం,మార్చి 23 (వార్తాప్రభ) :** ఈనెల 27వ తేదీన ఉదయం 10:30 కి అమలాపురంలోని అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉపాధి కార్యాలయం వద్ద జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి అధికారి జి. శ్రీనివాసరావు తెలిపారు. ప్రముఖ సంస్థల్లో వివిధ ఉద్యోగాలకు ఎస్ఎస్ సి,ఇంటర్,ఏదైనా డిగ్రీ, ఐటిఐ, డిప్లమా ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని తెలిపారు. దీనిపై మరిన్ని వివరాలకు 8978905032 ను సంప్రదించాలన్నారు.

# రైతులకు చెక్కులు పంపిణీ



**తిరువూరు,మార్చి 23 (వార్తాప్రభ) :** తిరువూరు మండలం లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లో సంఘ పరిధిలో ఉన్న రైతులకు సొసైటీ అధ్యక్షురాలు నెక్కడకు ప్రమీల గారు చేతులమీదుగా దీర్ఘకాలిక రుణములు గేదెలు కొనుగోలు నిమిత్తం గొర్రెలు రైతు నేస్తం కోటి రూపాయలు చెక్కులను రైతులకు అందజేయటం జరిగినది ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు నెక్కెడపు ప్రమీల గారు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో మా సొసైటీ నుండి రైతులకు 8 కోట్ల 25 లక్షల రూపాయలు దీర్ఘకాలిక రుణాలు అందజేయడం జరిగింది అలానే పంట రుణాలు కోటి22 లక్షలు ఇవ్వటం జరిగినది రైతులకు అందుబాటులో బంగారు వస్తువుల మీద రుణాలు కోటి రూపాయల వరకు ప్రారంభించిన కొద్ది నెలలలోనే రైతులకు అందజేయడం జరిగినది అలానే లాకర్స్ కూడా అందుబా టులో ఉంచటం జరిగింది వీటన్నిటినీ కూడా రైతులు విరివిగా ఉపయోగించుకోవాల్సిందిగా తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ ప్రెసిడెంట్ నెక్కెడపు శ్రీనివాసరావు గారు డైరెక్టర్లు మిద్దె నరసింహారావు కోట పుల్లయ్య సంఘ సీఈవో బొల్లినేని రఘురామ్ రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు

# వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ప్రజల్లో మరింత అవగాహన

- జిల్లాలో మూడు రూరల్ అన్న కేంటీన్లు
- జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో ఇన్చార్జి మంత్రి నారాయణ






**కాకినాడ, మార్చి 23 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయ చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి సమీక్షలో తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మంత్రికి వివరించారు. అనంతరం అజెండా అంశాలుగా వ్యవసాయం, ధాన్యం సేకరణ, నీటి పారుదల, ఉపాధి హామీ, గ్రామీణ నీటి సరఫరా, పురపాలన, విద్యుత్, పశు సంవర్ధక శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలపై ఇంచార్జి మంత్రి నారాయణ అధికారులతో సమీక్షించి అయా లక్ష్యాల సత్వర సాధనకు అధికారులకు కార్యాచరణలు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో సమీక్షించిన వివిధ అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ ద్వారా గత సీజనులో రైతులకు మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, వచ్చే మార్కెటింగ్ సీజన్లో కూడా మరింత సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించామన్నారు. జిల్లాలో రబీ పంటల అవసరాలకు ఈ నెలాఖరు వరకూ నీటి విడుదలకు నిర్ణయించినప్పటికీ, పంటలకు నీటి అవసరం పూర్తయినందున నీటి విడుదల ముందే ఆపి, నిర్వహణ పనుల చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించామని తెలిపారు. కాకినాడ జిల్లాలో పట్టణ ఆవాసాల్లో మొత్తం 1,70,523 కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 28,223 కుటుంబాలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పౌర సేవలను ప్రజల అరచేతిలోకి తెస్తూ అమలు చేస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన పొంది, వినియోగిస్తున్నారని, సౌలభ్యవంతమైన ఈ సేవలపై పట్టణాల్లో మిగిలిన కుటుంబాలతో బాటు, గ్రామీణ కుటుంబాలలో కూడా అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించేశామన్నారు. పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకూ 6,763 కుటుంబాలు ఇంటి కప్పులపై సోలార్ విద్యుత్ పానెళ్లు ఏర్పాటు చేసుకున్నారని, వీటి ద్వారా 21,696 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పాదన జరుగుతోందని మంత్రి తెలిపారు. ఎస్సి, ఎస్టీ వినియోగదారులకు ఉచితంగా ఈ సోలార్ పానెళ్లు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాలో మొత్తం 19,593 ఎస్.సి., ఎస్టీ కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 524 మంది ఈ వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారని, మిగిలిన కుటుంబాలకు సౌర విద్యుత్ పథకం ప్రయోజనాలను వివరించి లబ్దిపొందేలా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో అర్బన్ ప్రాంతాలలో ప్రస్తుతం 11 అన్న కాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తుండగా, జగ్గంపేట, తిమ్మాపురం, ఉప్పాడ కొత్తపల్లిలలో మరో మూడు గ్రామీణ అన్న కాంటీన్ల నిర్మాణాలు పూర్తయి త్వరలో ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. అలాగే ఎమ్మెల్యేలు సూచనలపై కాకినాడ జిజిహెచ్లోను, పెద్దాపురం నియోజక వర్గం పరిధిలోని దివిలిలోను మరో రెండు అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించామన్నారు. జగ్గంపేట నియోజక వర్గంలో పారిశ్రామిక అవసరాల కొరకు గుర్తించిన 450 ఎకరాల భూముల అభివృద్ధికి ప్రణాళికను చర్చించి, పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో సాయిల్ బ్యాంక్ కోసం సేకరించిన భూములను, పేదల ఇళ్ల స్థలాల కొసం వినియోగంలోకి తెచ్చే అంశంపై ఇరిగేషన్ శాఖ నుండి బదలాయింపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరాలని నిర్ణయించామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో పేరుకు పోయిన లెగసీ వ్యర్థాల తరలింపు ప్రక్రియ జిల్లాలో కాకినాడ, ఏలేశ్వరం పట్టణాల్లో ఇంకా పూర్తి కావలసి ఉందని, జూన్ నెలలోపు ఈ వ్యర్థాల తొలగింపు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డి తిప్పేనాయక్, ముఖ్య ప్రణాళికాధికారి పి త్రినాధ్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్విఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.

# 47 మంది ఏఎస్సైలకు పోస్టింగ్స్ - ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్



**కాకినాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లాలో ఇటీవల హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎఎస్ఐ)లుగా పదోన్నతి పొందిన 47 మంది పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ చేస్తూ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్పీ కొత్తగా పదోన్నతి పొందిన అధికారులకు ఈరోజు పారదర్శకంగా బదిలీలు నిర్వహించి పోస్టింగులు ఇవ్వటం జరిగింది. తమకు సకాలంలో ప్రమోషన్లు కల్పించి, పోలీసు స్టేషన్ లలో బాధ్యతలు అప్పగించినందుకు గాను అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ అంతా ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏపిడబ్ల్యుజెఎఫ్ తిరుపతి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక







**తిరుపతి,మార్చి 23 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజెఎఫ్) తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు తిరుపతిలోని రాస్ భవనంలో ఆదివారం జరిగాయి. ఈ సభల్లో జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. తిరుపతి జిల్లా అధ్యక్షులుగా గాజుల చెంగల్రాయులు (గాంధీ) (మనం దినపత్రిక), ప్రధాన కార్యదర్శిగా వళిగళం గోపి (ప్రజాశక్తి దినపత్రిక), కోశాధికారిగా కె.శ్రీనివాస్ (మనం) ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షులుగా పి.చెంగల్రాయులు, మల్లెల వాణి, నందకుమార్, కె.రవి, డి.ధనశేఖర్, ఘట్టమనేని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. సంయుక్త కార్యదర్శులుగా ఎం.సురేష్ రాజ, డి.వి.రావు, పి.రాజారెడ్డి, జయకుమార్, సిఆర్ శ్రీనివాసన్, రాజారెడ్డి లను మహాసభ ఎన్నుకుంది. కార్యనిర్వా హక కార్యదర్శిగా టి.తులసీరామ్, మీడియా కోఆర్డినేటర్‌గా పి.సుధీర్, కార్యవర్గ సభ్యులుగా పి.మునిభాస్కర్ రెడ్డి, కె.హరి బాబు, గంధం చంద్రశేఖర్, కె.నాగరాజ, రాధాసురేష్, ఎ.ప్రకాష్, కె.సుధాకర్, పి.యాసిన్, జి.చంద్రశేఖర్, ఆర్.భక్తవత్సల రెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు సీనియర్ జర్నలిస్టు ఆదిమూలం శేఖర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

# గ్రామాల అభివృద్ధికి దాతలు చేయూతనివ్వాలి-ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు,మార్చి 23 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధికి దాతలు చేయూతనివ్వాలని శాసనసభ్యులు బోడే ప్రసాద్ అన్నారు. కంకిపాడు మండలం ప్రొద్దుటూరు గ్రామంలో, ప్రధాన సెంటర్ లో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి, అంగనవాడి అదనపు గది నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు, దాతలు సహకారం ఉండాలని కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి ఫోర్ కార్యక్రమాన్ని చేపట్టి దాతలను అభివృద్ధిలో భాగస్వాములు చేశారన్నారు. గ్రామంలో సుమారు నాలుగు లక్షలతో నిర్మించే వాటర్ ట్యాంక్ నిర్మాణం అయ్యే ఖర్చు బాలాజీ మిల్ నిర్వాహకులు సూరజ్, అంగనవాడి అదనపు గదికి అయ్యే సుమారు మూడు లక్షలను గ్రామస్తులు కుమార్ రెడ్డి అందజేస్తున్నందుకు అభినందించారు. పుట్టిన ఊరు అభివృద్ధికి సహకరించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి.ఫోర్ కార్యక్రమం ద్వారా పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# @50 ముంత మామిడి



**విస్సన్నపేట,మార్చి 23 (వార్తాప్రభ) :** మామిడి సాగుకు అనువైన ఉష్ణ మండలం మనది అని అధిక దిగుబడికి వాతావరణ కావడం రైతుకు లాభం రైతు మర్రిబోయిన చందర్రావు తెలియజేశారు. నీరు నిల్వ ఉండే బరువైన నల్ల రేగడి నేలలు చౌటు భూములు మామిడి పంటకు పనికి రావు అని చెప్పారు. ప్రజెంట్ మార్కెట్లో 50 రూపాయలు కు అమ్మకా లు జరుగుతున్నాయని హార్ట్ కేకుల వలె అమ్ముడుపోతున్నాయి అన్నాం

# గరీబోళ్లను ఆదుకుంటేనే ఆత్మ సంతృప్తి.

## మోహన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పవన్ బాబు.



**జవహర్ నగర్, మార్చి 23: (వార్తా ప్రభ)**గరీబోళ్లను ఆదుకుంటేనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని పరోపకారమే హితం శరీరమని పరులకు ఉపకారం చేస్తేనే మానవ జన్మ సార్ధకమవుతుందని మోహన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పవన్ బాబు పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ గిరి ప్రసాద్ నగర్ కాలనీలో నివసించే పేద మహిళ దివ్యాంగురాలు ప్రమీల కూతురు జ్యోతి కి ఈనెల 25వ తేదీన పెళ్లి నిశ్చయమవ్వగా తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో మోహన్ చారిటబుల్ ట్రస్ట్ ను ఆర్థిక సహాయం కోసం సంప్రదించగా స్పందించిన ట్రస్ట్ చైర్మన్ పవన్ బాబు సినీ నటుడు మోహన్ బాబు కోఆర్డినేటర్ భాను రెడ్డిని సంప్రదించగా స్పందించిన వాళ్లు జ్యోతి పెళ్లికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మెరుగు శివకృష్ణ మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కొరకు పాటుపడుతున్న ట్రస్ట్ చైర్మన్ పవన్ బాబుని ఆర్థిక సహాయాన్ని అందించిన సినీ నటులు మోహన్ బాబు, భాను రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు, జ్యోతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహాదేవ్‌పురంలో వెలుగులు

**● 18వ రోజు వీధి దీపాల సర్వే మరియు మరమ్మత్తులు ● 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ముమ్మరంగా సాగుతున్న పనులు. ● పనిచేయని వీధి దీపాలకు తక్షణ మరమ్మత్తులు - కొత్త బల్బులు, వైర్ల ఏర్పాటు. ● రాత్రి సమయాల్లో ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్న మున్సిపల్ యంత్రాంగం.**

**కుత్బుల్లాపూర్/గాజులరామారం, మార్చి 23, (వార్తాప్రభ) :**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహాదేవ్‌పురం పరిధిలో సోమవారం (18వ రోజు) వీధి దీపాల సర్వే మరియు మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లో చీకటిని పారద్రోలి, ప్రజలకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.



**క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన** డిప్యూటీ కమిషనర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) పర్యవేక్షణలో మెయింటెనెన్స్ సిబ్బంది కాలనీల వారీగా తనిఖీలు చేపట్టారు. పనిచేయని వీధి దీపాలను గుర్తించి, వాటికి తక్షణమే మరమ్మత్తులు చేశారు. అవసరమైన చోట్ల పాత బల్బులను తొలగించి కొత్తవి అమర్చడం, వైరింగ్ లోపాలను సరిచేయడం వంటి పనులను పూర్తి చేశారు.

**ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం** ఈ సందర్భంగా అధికారులు స్థానిక ప్రజలతో మాట్లాడి, విద్యుత్ దీపాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయాల్లో మహిళలు, వృద్ధులు ఇబ్బంది పడకుండా ప్రతి వీధిలో వెలుగులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్, డీఈఈ (ఎలక్ట్రికల్), లైన్ మెన్లు మరియు మున్సిపల్ మెయింటెనెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మౌనం - మాట!!




మౌనమనేది ఒక ప్రశాంత నందనవనం
మాటనేది మనిషిని నడిపించే ఒక నయనం
మౌనం మనసు లోతులను తెలిపే ఓ నది
మాట మనుషుల బంధాలను కలిపే ఓ నిధి!!
అనవసరపు రొదను ఆపేది మౌనము
అలసిన గుండెకు ఊరటనిచ్చేది మౌనము
అన్యాయాన్ని ఎదిరించి నిలిచేది మాట
అభివృద్ధికి బాటలు వేసి చూపేది మాట!!
మౌనం నేర్పుతుంది సహనపు నడక
మాట ఇస్తుంది ఎందరికో గొప్ప నమ్మక
మౌనంతో మునిలా శాంతిని పొందవచ్చునా
మాటతో మేధావిగా పేరును నిలపవచ్చునా!!
మౌనం ఒక అలంకారం, ఓర్పుకు అది నామం
మాట ఒక ఆయుధం, శక్తికి అది నిపుణ్యం
అవసరమైన చోట మౌనమే మిన్న అవుతున్నది
అవకాశం ఉన్నప్పుడు మాటే వెలుగునిస్తున్నది!!
మౌనంలో దాగున్నది నిశ్శబ్దపు నాదం
మాటలో ఉప్పొంగేది చైతన్యపు నాట్యం
ఈ రెండిటి కలయికే జీవితానికి నవనం
సందర్భాన్ని బట్టి వాడటమే గొప్ప నైపుణ్యం!!

**గడ్డం సంతోష్ రాజ్**
గోదావరిఖని

# విద్యా రంగంలో "ఏఐ" విప్లవం!!

**● పరిశోధనలకు సరికొత్త బాట ట్రాయ్ ● సాంకేతికతతోనే విద్యా వికాసం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 23 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్: ట్రాన్స్‌ఫార్మింగ్ రీసెర్చ్ అండ్ అకాడెమిక్స్ ఇన్ ది ఏఐ యుగం (ఓఈఆర్– టీఆర్ఏఏఐ 2026)" అనే అంశంపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు అత్యంత విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. సుధర్శన్ రావు ముఖ్య అతిథిగా హాజరై, కృత్రిమ మేధస్సు, ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ ఆధునిక విద్యలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయని తన కీలక ప్రసంగంలో వివరించారు. మరో అతిథి డాక్టర్ ఈ. మనోహర్ విద్యా రంగంలో నిరంతర నూతన ఆవిష్కరణల ప్రాముఖ్యతను క్లుప్తంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా సదస్సుకు అధ్యక్షత వహిస్తూ, మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు, అధ్యాపకులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. సదస్సు నిర్వహణ కార్యదర్శి డాక్టర్ పి. శంకరయ్య మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి సుమారు 100 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారని, అందిన 45 పరిశోధనా పత్రాలను పీర్ రివ్యూడ్ ఓపెన్ యాక్సెస్ జర్నల్‌లో ప్రచురించినట్లు వెల్లడించారు. విద్యా, పరిశోధన రంగాలలో ఏఐ సమర్థవంతమైన వినియోగంపై ఈ వేదికగా విస్తృత చర్చలు జరిగాయి. ఈ సదస్సు విద్యావేత్తలకు, పరిశోధకులకు ఎంతో ఉపయోగకరమైన అవగాహనను కల్పించిందని వివరిస్తూ దీని విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ శంకరయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# రామ మార్గం - మార్గ దర్శనం!!

**● ధర్మ రక్షణే ప్రతి మహిళా బాధ్యత ● మాతృశక్తి, దుర్గావాహిని ఆధ్వర్యంలో రామయ్య సుగుణాల స్మరణ ● రాముడిని ఆదర్శంగా తీసుకుని పిల్లలను తీర్చిదిద్దాలి - రాఘవాచారి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 23 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీ శివాలయంలో విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి, దుర్గావాహిని ఆధ్వర్యంలో రామోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి సుమారు 70 మంది మహిళలు హాజరుకాగా, ముఖ్య వక్తగా విచ్చేసిన శ్రీ రాఘవాచారి శ్రీరాముని ఉన్నతమైన సుగుణాలను, మానవ రూపంలో దైవత్వం ఎలా ఉంటుందో వివరించారు. ప్రతి ఒక్కరూ రాముని ఆదర్శప్రాయమైన నడవడికను అనుసరించాలని, దేశం, ధర్మ రక్షణ కోసం మహిళలు తమ వంతు బాధ్యతను స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా పిల్లలను రాముడు, సీతమ్మల ఆదర్శాలతో పెంచాలని, ఒక రాజుగా, భర్తగా రాముడు పాటించిన ధర్మాలు నేటి సమాజానికి దిక్సూచి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆరెల్లి మమత, దుర్గావాహిని సంయోజక తిరుమల, నగర ఉపాధ్యక్షురాలు లలిత, మాతృశక్తి సంయోజిక భవాని, సహ సంయోజక వీణ, సేవ ప్రముఖ ఇందిర పాల్గొన్నారు. వీరితో పాటు కార్యకర్తలు భాగ్యలక్ష్మి, తిరుమల, దుర్గావాహిని బాధ్యులు స్వప్న, శ్రీలత, శ్రీజ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. మన జీవన విధానంలో రామ సుగుణాలను ఆచరిస్తూ ధర్మ రక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వక్తలు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఉరితాడును ముద్దాడిన యోధుడు భగత్ సింగ్!!

**● యువతకు స్ఫూర్తిప్రదాత సర్దార్ భగత్ సింగ్ ● బ్రిటీష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన ధీరుడు ● ఖనిలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి ● కార్పొరేటర్ మార్కపురి సూర్య ● నాయకులు రేణుకుంట్ల ప్రీతం**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 23 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖనిలో అఖిల భారత విద్యార్థి - యువజన సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం నాడు స్వాతంత్ర సమరయోధుడు సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు భవన్‌లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు మార్కపురి సూర్య, రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ.....23 ఏళ్ల చిన్న వయసులోనే బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన భగత్ సింగ్ ధైర్యసాహసాలను కొనియాడారు. 1931 మార్చి 23న రాజగురు, సుఖ్‌దేవ్‌లతో కలిసి భగత్ సింగ్ దేశం కోసం ప్రాణత్యాగం చేశారని, వారి స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. రామగుండం నగరంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆయన జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి నిరుద్యోగాన్ని నిర్మూలించాలని కోరారు. సావర్కర్ వంటి వారి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చడాన్ని తప్పుబడుతూ, భగత్ సింగ్ వంటి నిజమైన యోధుల చరిత్రకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సమాజంలో యువత మత చాందసవాద రాజకీయాలకు, డ్రగ్స్, బెట్టింగ్ యాప్‌ల వంటి వ్యసనాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేందర్, నవీన్, సుధీర్, శివ, సాగర్, అనూప్ సాయి, రిషి తదితరులు పాల్గొని భగత్ సింగ్ ఆశయాల సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్ యాదవ్ కు అఖిల భారత యాదవ మహాసభ ఘన సత్కారం







**హైదరాబాద్,మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర న్యాయ విభాగం అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్‌గా రెండవసారి అద్భుత విజయాన్ని అందుకున్న సందర్భంగా చలకాని యాదవ పెద్దలు, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ సంరక్షకులు బద్దుల బాబు రావు యాదవ్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్ ని వారి వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం ఇరువురి నివాసాలలో వెంకట్ యాదవ్ నీ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలతో పాటు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్, రాష్ట్ర యువజన కార్యదర్శి జి. నితిన్ యాదవ్, రాష్ట్ర యువజన కోశాధికారి బి. మణి యాదవ్, రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి బండారి తన్మయీ యాదవ్, గ్రేటర్ హైదరా బాద్ యువజన ఉపాధ్యక్షులు నాగపురి మహేష్ యాదవ్ మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్దలు, యువ జన నాయకులు, మరియు సమాజంలోని ప్రముఖులు చలకాని వెంకట్ యాదవ్ కి అభినందనలు తెలియజేసి, ఆయన న్యాయరం గంలో మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# లక్ష్మీకి 10వేల రూపాయలు ఆర్థిక సాయం



**మల్కాజిగిరి :మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజ్ గిరిలోని సంతోష్ నగర్లో నివాసం ఉంటున్న లక్ష్మి ఐదో తరగతి చదువుతూ కొన్ని ఆర్థిక ఇబ్బంది వల్ల స్కూల్ ఫీజు కట్టలేని పరిస్థితుల్లో సహృదయంతో మైనంపల్లి హనుమంత చేతుల మీదుగా 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ పివి సత్యనారాయణ, ఎండి ఫరీద్, వెంకట్, శ్రీకాంత్ యాదవ్ సంతోష్ మరియు యూత్ కాంగ్రెస్ మల్కాజ్గిరి ప్రెసిడెంట్ జి డి చరణ్ పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



**మల్కాజిగిరి మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను సోమవారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 2,16,980 ( రెండు లక్షల పదహారు వేల తొమ్మిదివందల ఎనభై రూపాయలు మాత్రమే) 40 రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి ,అర్చకులు డా తులసి వెంకట రమణా చార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాధి శంకర్ ,హేమంత్ కుమార్, అనిత ,భక్తులు రత్నమాల ,రత్న కుమారి, గాంధీ, కొండ లలిత,కామేశ్వర రావు ,సుబ్బారావు, టి మధుసూదన్ రావు, సూర్యకుమారి, రాజేశ్వరి, వాసంతి, రమేష్, కె వి ఎస్ ప్రసాద్ ,నాగేశ్వర రావు సరళ, పద్మంజలి,కల్యాణి,హర్షిత,,తదితర భక్తులు పాల్గొన్నారు.

# వి. ఎస్. ఎల్ నరసింహాంకు ఘన సత్కారం



**మల్కాజిగిరి మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం డిఫెన్స్ అకౌంట్స్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ఎస్. ఎల్ నరసింహం ఎనలేని కృషి చేస్తున్నారని పలువురు ప్రసంసించారు. ఆదివారం ఆయన హనుమాన్ పేటకు వచ్చిన సందర్భంగా పలువురు పెన్షనర్లు శాలువాతో సత్కరించ్చారు. ఈ కార్యక్రమంలో నాగరాజా రావు, ఆత్మారామ్, ఏ. వీ స్వామి, జీ. ఎన్ రావు, అరుణాచలం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలు



**కూకట్ పల్లి, మార్చ్23(వార్తాప్రభ):**ఆల్విన్ కాలనీ డివిజన్ షంషీగూడ పరిధిలోని సాయి ప్రశాంత్ నగర్ కాలనీలో "శెట్టిబలిజ కుల పితామహుడు" దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. బీసీ జాతీయ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పెచ్చెట్టి మురళి రామకృష్ణ రెడ్డి సహకారంతో సాయి ప్రశాంత్ నగర్ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున శెట్టిబలిజ కులస్తులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శెట్టిబలిజకుల పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ప్రస్తుత ప్రభుత్వం దీనిపైన దృష్టి సారించి అధికారికంగా జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్న తరానికి ఆయన చేసిన సేవలను తెలియజేస్తూ ఆయన చూపిన అడుగుజాడల్లో నడుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంత్ నగర్ శెట్టి బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుబాల మణీశ్వర రావు, ఉపాధ్యక్షుడు వాసంశెట్టి భాస్కర్‌రావు, కార్యదర్శి కట్టా నాగబాబు, కోశాధికారి కడలి సత్తిబాబు, జాయింట్ సెక్రెటరీ రాయుడు కరుణకిరణ్, సలహాదారులు గంజాయి వెంకటరమణ, దొమ్మేటి శ్రీను, చెలిబోయిన శ్రీనివాసరావు, గుతుల శివ ఇతర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ దుందుభి మోగించిన మల్లేష్ యాదవ్ ప్యానల్ సభ్యులు



**కూకట్ పల్లి,మార్చ్ 22(వార్తాప్రభ):**ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర్ నగర్ డివిజన్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించిన మల్లేష్ యాదవ్ ప్యానల్ సభ్యులు.ఆదివారం జరిగిన హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో హోరా హోరీగా సాగిన పోరులో మల్లేష్ యాదవ్ అధ్యక్షుడు100 మెజారిటీ,ప్రధాన కార్యదర్శి వెంకటేష్103 మెజారిటీ,కోశాధికారి వీరేష్ 215 మెజారిటీ,తో గెలుపొందారు.ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ ప్యానల్ సభ్యులు మాట్లాడుతూ ఇది హనుమాన్ నగర్ బస్తీవాసులందరి విజయమని అన్నారు.ఈ కార్యక్రమంలో టీ. నర్సింలు,బాలు యాదవ్, శంకర్ సింగ్ పరమేష్ గౌడ్,కాసిం,శ్రీకాంత్ యాదవ్,డేవిడ్,పాల్గొన్న రావు, కామయ్య, చంద్రయ్య,దశరథ్,అశోక్,శ్రీశైలం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటోరియల్

# ముద్రగడ కోరిక జగన్ తీరుస్తారా ?

: మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సీనియర్ మోస్ట్ లీడర్, ముక్కు సూటి మనిషి. ఆయన కాపుల ఉద్యమంతో తన రాజకీయ జీవితంలో పుణ్య కాలం గడిపేశారు. లేకపోతే ఆయన కీలక పదవులు అందుకునే వారు అని అంటారు. అయితే ఆయన ఎక్కువగా టీడీపీని చంద్రబాబుని విమర్శిస్తూంటారు అని పేరుంది. అదే వైసీపీకి నచ్చింది. దాంతో వైసీపీ ఆయనను దగ్గరకు తీసుకుంది. ఒక దశలో జనసేనలోకి వెళ్లాలని చూసిన ముద్రగడ చివరికి వైసీపీలోనే కుదురుకున్నారు. అయితే 2024 ఎన్నికలలో ముద్రగడ మీద వైసీపీ చాలా హోప్స్ ని పెట్టుకుంది. దానికి తగినట్లుగానే పెద్దాయన భారీ స్టేట్మెంట్స్ ఇచ్చారు నేరుగా పవన్ తోనే ఢీ కొట్టారు. పిఠాపురంలో పవన్ ని ఓడించకపోతే పేరు మార్చుకుంటాను అని ఎవరూ అడగకుండానే పెను సవాల్ చేశారు. చివరికి పవన్ భారీ ఆధిక్యంతో గెలవడంతో ముద్రగడ తన పేరుని పద్మనాభ రెడ్డిగా మార్చుకోవాల్సి వచ్చింది.: ఇక చూస్తే వైసీపీలో ముద్రగడకు కొంత సముచిత స్థానం అయితే అధినేత జగన్ ఇచ్చారు. ఆయనను వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ గా నియమించారు. అలాగే ఆయన కుమారుడికి పత్తిపాడు ఇంచార్జి పదవి ఇచ్చారు. ఈ విధంగా వైసీపీ అధినాయకత్వం ముద్రగడ పెద్దరికం కాపాడేలా చూస్తోంది అని అంటున్నారు. అయితే ముద్రగడ అయితే ఇంతకు మించి పార్టీలో తనకు ప్రాధాన్యత ఉండేలా కోరుకుంటున్నారు అని ప్రచారం సాగుతోంది. :ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలలో తనకు విశేష అధికారాలను ఇచ్చే కీలక బాధ్యతలు అప్పగించాలని ముద్రగడ కోరుతున్నారని ఒక ప్రచారం అయితే సాగుతోంది. ఈ రెండు జిల్లాలలో తన హవా ఉంటుంది కాబట్టి తాను చెప్పినట్లుగా పార్టీ అక్కడ ముందుకు సాగితే మంచి ఫలితాలు వస్తాయని ఆయన అధినాయకత్వం వద్ద ప్రస్తావించినట్లుగా చెబుతున్నారు అయితే 2024 ఎన్నికల్లో ముద్రగడ చరిష్మా పెద్దా సాగలేదన్నది అధినాయకత్వం గుర్తించింది అని అంటున్నారు. అయినా సరే పెద్దాయనగా ముక్కు సూటి మనిషిగా ఆయనకు గౌరవం ఇస్తూ ఆయన వారసుడికి పదవి ఇవ్వడం వచ్చే ఎన్నికల్లో టికెట్ హామీ వంటివి ఉన్నాయని అంటున్నారు. కానీ గోదావరి జిల్లాల మొత్తం బాధ్యతలను ఆయన చేతిలో పెట్టేందుకు వైసీపీ పెద్దలు అయితే అంతగా సుముఖంగా లేరని అంటున్నారు. ఇక ముద్రగడ ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడేస్తారు. అంతే కాదు ఆయన పాత రాజకీయ పోకడలు కూడా ప్రస్తుతం వైసీపీలో నేతలకు సైతం గిట్టడం లేదని అంటున్నారు. అంతే కాకుండా ఆయన కాపులకు ఒకనాడు మద్దతుగా ఉద్యమం నడిపి చివరికి కాడె వదిలేశారు అన్న విమర్శలను ఎదుర్కొన్నారు. ఇక గోదావరి జిల్లాలలో జనసేన ప్రభావం అధికంగా ఉంది. ముద్రగడ కాస్తా పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకోవడం పట్ల జనసేన వర్గాలతో పాటు కాపులు గుర్రుగా ఉన్నారని అంటున్నారు. ఇక వైసీపీ నేతలతో ఆయనకు కొన్ని చోట్ల విభేదాలు ఉన్నాయని అంటున్నారు. దాంతో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడానికి వైసీపీ అధినాయకత్వం అంత సుముఖంగా ఉండకపోవచ్చు అంటున్నారు. ఒక వేళ తాను కోరక కోరక కోరితే దానిని నో అంటే కనుక అసలే ఆత్మాభిమానం నిండుగా మెండుగా ఉండే ముద్రగడ ఎలా రియాక్ట్ అవుతారు, ఏ నిర్ణయం తీసుకుంటారు అన్నదే పెద్ద చర్చగా ఉంది అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారంలో నిజమెంత ఉందో. ఏమి జరుగుతుందో.

# ఎంఎస్ఎంఈలకు భారీ ఊరట

● పూచీకత్తు లేకుండానే రూ. 20 లక్షల వరకు రుణం ● గడచిన ఏడాదిలో ఆంధ్రప్రదేశ్‌లోని 6.37లక్షల మందికి రుణాలు ● విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రశ్నకు లోక్‌సభలో కేంద్రం సమాధానం ● ఏపీలో ధరఖాస్తుల పెరుగుదలకు ఆస్కారం



**విజయవాడ పశ్చిమ మార్చి 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. . ముఖ్యంగా చిన్న తరహా పరిశ్రమలకు ఊరటనిస్తూ, ఎటువంటి పూచీకత్తు (గ్యారెంటీ) లేకుండా ఇచ్చే రుణ పరిమితిని రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షలకు పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు . ఈ నిబంధన 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుందని మంత్రి తెలిపారు. లోక్‌సభలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎంఎస్ఎంఈ పథకాలు, రుణాల వివరాలపై అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం ఈ మేరకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024--25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాల వారీగా మంజూరైన ఎంఎస్ఎంఈ రుణాలు మంజూరైన వివరాలను మంత్రి తెలుపుతూ...మహారాష్ట్రలో అత్యధికంగా 15.76 లక్షల మేర పరిశ్రమలకు రుణాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఆ తర్వాత ఉత్తరప్రదేశ్‌లో 11.97లక్షలు, పశ్చిమ బెంగాల్ 11.69 లక్షలు, తమిళనాడులో 11.51 లక్షలు, కర్ణాటకలో 9.39 లక్షలు, ఆంధ్రప్రదేశ్‌లో 6.37లక్షలు, తెలంగాణలో 4.94 లక్షల పరిశ్రమలకు రుణాలను ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గడచిన ఏడాది 2,36425 మంది రుణాల కోసం ధరఖాస్తులు చేసుకోగా వాటిలో 17667 రుణ ధరఖాస్తులను మాత్రమే తిరస్కరించి మిగిలిన 218758 ధరఖాస్తు దారులైన ఎంఎస్ఎంఈ పారిశ్రామిక వేత్తలకు రుణాలను అందించినట్లు వివరించారు. ఎంఎస్ఎంఈల కోసం కేంద్ర ప్రభుత్వం మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు కేంద్ర సహాయ మంత్రి పంకజ్ చౌదరి వివరించారు . మైక్రో, స్మాల్ మరియు మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్ఎంఈలు) వారి వ్యాపారాలను వృద్ధి చేసుకోవడానికి రుణాలను పొందడంలోఈ పథకం రుణదాతలకు క్రెడిట్ గ్యారెంటీ కవర్‌ను అందిస్తుందన్నారు. (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, ఆల్ ఇండియా ఫైనాన్షియల్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు) కొనుగోలుతో కూడిన వారి ప్రాజెక్టుల కోసం ఎంఎస్ఎంఈలకు రూ.100 కోట్ల వరకు రుణాల కోసం పరికరాలు / యంత్రాలు. ఇంకా, క్రెడిట్ యాక్సెస్‌ని మెరుగుపరచడానికి పథకం సవరించినట్లు తెలిపారు. రూ. 20 కోట్ల వరకు రుణాలపై తమ పరిశ్రమలను బాగా నడుపుకుంటూ తిరిగి చెల్లింపులు చేసే వారికి 75% క్రెడిట్ గ్యారెంటీ కవరేజీని పెంచినట్లు వివరించారు.

**ఏపీలో రుణాల జోరు** కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్‌లో ఎంఎస్ఎంఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోందన్నారు. ధరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే ఆస్కారం కనపిస్తోందని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ప్రభుత్వం తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల ద్వారా సుమారు 6.37 లక్షల మందికి రుణాలు మంజూరయ్యాయని తెలిపారు . రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్‌బీసీ -- ఏపీ) నివేదిక ప్రకారం.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో (2024-25) ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఒక్క యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనే అత్యధికంగా 1,02,207 దరఖాస్తులు రాగా, అందులో 5,777 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని, ఇండియన్ బ్యాంకు ద్వారా 43456 ధరకాస్తులు రాగా వాటిలో 1729 ధరకాస్తులు తిరస్కరణకు గురయ్యాయన్నారు. అదే విధంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 10,468 దరఖాస్తులు , కెనరా బ్యాంకుకు 39,299 దరఖాస్తులు అందినట్లు అధికారికంగా కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు.

**కీలక పథకాలు - రాయితీలు** ఎంఎస్ఎంఈల కోసం అమలవుతున్న ప్రధాన పథకాలను మంత్రి పంకజ్ చౌదరి వివరించారు. ముద్రా యోజన పథకం (పీఎంఎంవై) గురించి తెలుపుతూ దీని కింద ఇచ్చే రుణ పరిమితిని రూ. 20 లక్షలకు పెంచారన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా 18 రకాల కులవృత్తుల వారికి తక్కువ వడ్డీకే (5%) రెండు విడతల్లో రూ. 3 లక్షల వరకు రుణం అందిస్తున్నారన్నారు. కొత్త యూనిట్ల స్థాపనకు ఉత్పాదక రంగంలో రూ. 50 లక్షలు, సేవా రంగంలో రూ. 20 లక్షల వరకు ఆర్థిక సాయం అందించేందుకు ఏర్పాటు చేసిన పథకం పీఎంఈజీపీ ద్వారా 15% నుంచి 35% వరకు సబ్సిడీ లభిస్తుందని మంత్రి వివరించారు.

**రుణ మంజూరు ప్రక్రియ వేగవంతం** ఎంఎస్ఎంఈలను దృష్టిలో ఉంచుకుని రుణ మంజూరు ప్రక్రియ వేగవంతం చేసేలా రుణాల మంజూరులో జాప్యాన్ని తగ్గించేందుకు బ్యాంకులు కఠిన గడువులను పాటించాలని ఆర్బీఐ ఆదేశించినట్లు తెలిపారు. తాజా నిబంధనల మేరకు రూ. 25 లక్షల లోపు రుణాల దరఖాస్తులపై 14 పనిదినాల్లోగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని , అలాగే రుణాల మదింపు కోసం డిజిటల్ డేటా ఆధారిత 'క్రెడిట్ అసెస్‌మెంట్ మోడల' (సీఏఎం)ను ప్రవేశపెట్టినట్లు వివరించారు. దీనివల్ల కాగితపు పని తగ్గి, తక్కువ సమయంలోనే రుణాల మంజూరుకు అవకాశం కలుగుతుందన్నారు.

## దొమ్మేటి వెంకటరెడ్డికి ఘన నివాళులు



**విజయవాడ పశ్చిమ మార్చి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా అదనపు కమిషనర్లు డాక్టర్ డి చంద్రశేఖర్, ఎ.రవీంద్రరావు, దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి సిబ్బంది తో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ జనరల్ ఎ. రవీంద్రరావు మాట్లాడుతూ, దొమ్మేటి వెంకటరెడ్డి సమాజ సేవలో విశిష్ట స్థానం సంపాదించిన మహనీయులని పేర్కొన్నారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకుంటూ ఘననివాళులు అర్పించారు. శెట్టిబలిజ సమాజానికి విద్య, ఐక్యత, గౌరవం తీసుకువచ్చిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన గుర్తింపు పొందారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి వారి అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన, ఎస్టేట్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, పర్యవేక్షణ ఇంజనీర్( వర్క్స్) చంద్రశేఖర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డి. హరీష్, బయాలజిస్ట్ వి కామేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

## కేసరపల్లిలో విద్యుత్ కోతలు. చుక్కనీరు లేక జనం విలవిల!



**గన్నవరం, మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం మండల పరిధిలోని కేసరపల్లి అంబేద్కర్ నగర్‌లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 9 గంటల నుంచే విద్యుత్ నిలిచిపోవడంతో ఇళ్లలోని మోటార్లు నడవక, మంచినీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. కనీసం తాగడానికి చుక్కనీరు కూడా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. ముందస్తు సమాచారం లేకుండానే గంటల తరబడి విద్యుత్ నిలిపివేయడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవి ఎండలకు తోడు ఉక్కపోతతో జనం సతమతమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, నీటి ఎద్దడిని తీర్చాలని అంబేద్కర్ నగర్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రతి ఫిర్యాదుకు సంతృప్తికరమైన మరియు శాశ్వత పరిష్కారం అందించాలి



**విజయవాడ పశ్చిమ మార్చి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను, విజయవాడ నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సమస్యకు క్షేత్రస్థాయిలో అధికారులందరూ పరిశీలించాలని, అర్జీదారులకు వారి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం అందిస్తామన్న భరోసాని ఇవ్వడమే కాకుండా సత్వరమే అందించేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 20 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 9, ఇంజనీరింగ్ 6, పబ్లిక్ హెల్త్ 2, రెవెన్యూ 3, మొత్తం కలిపి 20 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఐ/సీ పి. సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి.సృజన, పర్యవేక్షణ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, ఎస్టేట్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. హరీష్, బయాలజిస్ట్ వి.కామేశ్వరరావు, ఆర్ఎఫ్ఓ మాల్యాద్రి పాల్గొన్నారు.

## షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో.......

### ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ వారోత్సవాలు




**విజయవాడ పశ్చిమ మార్చి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రిలో సోమవారం ప్రధాన మంత్రి టి బి ముక్తి భారత్ అభియాన్ వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక షేక్ రాజా సాహెబ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ సారమ్మ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ టీబీ వ్యాధి యొక్క లక్షణాలు మరియు వ్యాధి యొక్క చికిత్స విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రి వైద్యులు మరియు వైద్య సిబ్బంది మరియు కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు.







**విజయవాడ పశ్చిమ మార్చి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో పెంచిన ముమ్మర గస్తీ, అనుమానిత వ్యక్తుల మరియు నెంబర్ లేని వాహనాల గుర్తింపు, అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఏర్పాటు. నగరంలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపలు, అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చూడాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు డి.సి.పి. కృష్ణ కాంత్ పటేల్ ఐ.పి.ఎస్., ఏ.డి.సి.పి.లు రామకృష్ణ , ఎం.బి.ఎం. మురళీకృష్ణ పర్యవేక్షణలో ఆయా డివిజన్ల ఏ.సి.పి. వారి సిబ్బందితో కలిసి రాత్రి సమయంలో క్రైమ్ హాట్ స్పాట్స్ పరిసర ప్రాంతాలలో మరియు ముఖ్య ప్రదేశాలలో వాహన తనిఖీలను నిర్వహించారు. అనంతరం వాహనధారులకు స్టాఫ్, వాష్ ఒ గో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో అనుమానిత వ్యక్తులను అదుపులోనికి తీసుకుని విచారించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా బార్లు, వైన్ షాప్స్ పరిసర ప్రాంతాలను పరిశీలించి యజమానులకు నిబంధనలను కచ్చితంగా పాటించాలని హెచ్చరించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడపరాధని, ద్విచక్ర విధిగా హెల్మెట్ ధరించాలని, నగరంలో ఎక్కడా అసాంఘిక కార్యకలాపలు, అక్రమ రవాణా జరిగినా ఉపేక్షించేదిలేదని, శాంతి భద్రతలకు పరిరక్షణే ధ్యేయంగా తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# భగత్ సింగ్ , రాజ్ గురు ,సుఖదేవ్ త్యాగాల స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**పవన్ సినిమాతో మత విద్వేషాలు తగదు**

**ఎం సాయి కుమార్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**విజయవాడ పశ్చిమ మార్చి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజు గురించి దేవుల 95వ వర్ధంతి సందర్భంగా స్థానిక సితార సెంటర్ నుండి విద్యార్థులు అమరవీరుల చిత్రపటాలను చేతబట్టి భగత్సింగ్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ను అమలు చేయాలని మరియు అమరవీరుల త్యాగాలను కొనసాగిస్తామంటూ ఉప్పలపాటి సుబ్బరాజు కార్యాలయం వరకు ప్రదర్శన వెళ్లి అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్ పూలదండ వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ కేవలం ఒక విప్లవ యోధుడు మాత్రమే కాదు, గొప్ప అధ్యయనశీలి, మార్క్సిస్ట్ ఆలోచనాపరుడు, మరియు దేశం కోసం తన జీవితాన్ని తృణప్రాణ్యంగా త్యాగం చేసి యువతలో స్వతంత్రయోద్యమ స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడు అని అన్నారు. స్వత్రయోద్యమ కాలంలో ఢిల్లీ వీధులలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్యం పరుస్తూ విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్నిభారత స్వతంత్రం కోసం పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడు. ఈ కారణంగానే ఆయనను షహీద్ భగత్ సింగ్ గా కొనియాడుతున్నారు అని అన్నారు. అటువంటి భగత్ సింగ్ జవిత చరిత్రను కేంద్రంలో బీజేపీ నేతృత్వం లోని ఎన్డీయే ప్రభుత్వం విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో నుంచి పూర్తిగా తొలగించడం కోసం ప్రయత్నం చేయడం ద్వారా యువతలో పోరాట స్ఫూర్తిని బలహీనపరిచి పాలకులు దోపిడీదారులకు కొమ్ముకాస్తున్నాయని, గల్లీ స్థాయిలో కూడా దేశ కోసం త్యాగాలు చేయనివాళ్లను ఢిల్లీ స్థాయిలో ప్రచారం చేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. భగత్ సింగ్ లాంటివారి విప్లవ వీరుల చరిత్రలను ప్రచారం చేయడానికి పాలక ప్రభుత్వాలు జంకుతున్నట్లు చెప్పారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు ముందుకు పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ అనే పేరుతో సినిమా తీసి మతవిద్వేషాలు మధ్య రెచ్చగొట్టడం సరైందికాదు. ఉస్తాద్ అంటే అర్థం గురువు మరియు భగత్ సింగ్ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులో ప్రాణ త్యాగం చేసినటువంటి వ్యక్తి. కులం కోసం కానీ మతం కోసం కానీ తన యొక్క వ్యక్తిగత జీవితం కోసం కాకుండా సమ సమాజ స్థాపన కోసం మరియు తెల్ల దొరల నుంచి విముక్తి కోసం ప్రాణ త్యాగం చేసినటువంటి వ్యక్తి. భగత్ సింగ్ కి బడి తప్ప గుడి కూడా తెలియదు కానీ పవన్ కళ్యాణ్ జైశ్రీరామ్ అనాలి లేకుంటే గన్తో కాల్ చేస్తాను. అనడం సరైంది కాదు ఇది కేవలం మనువాద సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నంగా ఉందే కానీ సమాజంలో శాంతిని ఉత్సాహాన్ని అందించే పరిస్థితిగా ఈ సినిమా లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధిక్ బాబు, ఎన్టీఆర్ జిల్లా సహాయ కార్యదర్శి ఉమాకాంత్ ,విజయవాడ నగర నాయకులు దీపక్, అభి, రాజు, యశ్వంత్ , ఏఐవైఎఫ్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో గ్రామీణ ఆరోగ్య కేంద్రానికి ఎమ్మెల్యే భూమిపూజ.



**మోపిదేవి: అవనిగడ్డ: మార్చి 23(వార్తాప్రభ ప్రతినిధి)** నియోజకవర్గంలో గ్రామీణ వైద్య రంగాన్ని రూ.6.43 కోట్లతో బలోపేతం చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం మోపిదేవి మండలం వెంకటాపురంలో కేంద్ర ప్రభుత్వ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.36లక్షలతో నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.5.04 కోట్లతో 14 నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు రూ.1.39 కోట్లతో నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న15 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర స్థలదాత, మాజీ సర్పంచ్ రావి వెంకటేశ్వరరావు దంపతులను ఎమ్మెల్యే సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నడకుదుటి జనని కుమారి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పంచాయతీ రాజ్ శాఖ డీఈ పగడాల సురేష్, ఏఈ బొప్పన శ్రీనివాసరావు, వైద్యాధికారి డాక్టర్ నంబూరి శ్రీరామ్ సాయి, హెల్త్ సూపర్ వైజర్ తోట సుధాకర్, ఎంపీహెచ్ఈఓ నందం బాబూరావు, హెల్త్ విజిటర్ విజయవల్లి, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ నాగలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రాంబాబు, ఏఎన్ఎం శైలజ, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ సెంటర్లను ఒంటిపూట నిర్వహించాలి: నల్లపల్లి

**అనంతపురం అవనిగడ్డ: మార్చి 23(వార్తాప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్, రాష్ట్రంలోని అంగన్వాడీ సెంటర్లను ఒంటిపూట నిర్వహించేలా ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# ఉచిత క్యాన్సర్ నివారణ శిబిరానికి అపూర్వ స్పందన.

**మచిలీపట్నం మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం హౌసింగ్ బోర్డ్ కాలనీలో కీర్తి శేషులు కొంగర భవాని వారి కుటుంబ సభ్యులు కృష్ణ 'కమ్మవారి సంక్షేమ సంఘం ,దివ్య డయాగ్నొస్టిక్స్ వారి సౌజన్యం తో కమ్మ వారి సంక్షేమ సంఘం భవనం లో సోమవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. 220 మంది పైగా పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరాన్ని బందర్ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టిపాటి గోపీచంద్, 1 వార్డు టీడీపీ ఇంచార్జ్ బత్తిన దాస్, కృష్ణా కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు వేమూరి బాలు, సెక్రటరీ చేకూరి కోటేశ్వరరావు, కోశాధికారి ఎంవీఎన్ ప్రసాద్ ప్రారంభిచారు. ఈ సందర్భంగా గొట్టిపాటి గోపీచంద్ మాట్లాడుతూ అత్యంత ఖరీదు ఆయన క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా చేయడం దీర్ఘ కాలముగా



బాధపడుతున్న పేద ప్రజలకు ఎంతో ఉపయోగముగా ఉందని అన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ ఎంతకి మానని పుండు లేక కురుపు, రొమ్ము ప్రదేశం లో గాని మరియెక్కడైన గడ్డలు, చాలాకాలమగా గొంతు బొంగురు పోవడం ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం మంచిది అని అన్నారు. డాక్టర్ శైలజ మాట్లాడుతూ క్యాన్సర్ ఆరంభ దశలోనే క్యాన్సర్ ని గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందని అత్యంత అధునాతనమైన మొబైల్ వాహనం లో ఈ శిబిరానికి వచ్చినవారికి రొమ్ములకు మెమోగ్రఫీ, గర్భాశయాలకు స్కానింగ్, యోనికి పాప్ స్మియర్, ఊపిరితిత్తులకు ఎక్సరే ఉచితంగా పరీక్షలు నిర్వహించి రిపోర్టులు ఇవ్వబడతాయని అన్నారు. ఈ శిబిరంలో పరీక్షలు చేసుకున్న వారందరికీ కృష్ణా కమ్మ సంక్షేమ సంఘం వారు అల్పాహారము, భోజన సదుపాయాన్ని కల్పించారు

## దేశం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి.



**మచిలీపట్నం మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**దొమ్మేటి వెంకటరెడ్డి స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త, విద్యా వేత్త అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొనియాడారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో స్వాతంత్ర్య సమరయోధులు దొమ్మేటి వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి 1853 సంవత్సరం మార్చి 23వ తేదీన తూర్పుగోదావరి జిల్లా బోధనకుర్రు గ్రామంలో జన్మించారన్నారు. ఆనాడు శెట్టి బలిజలు వ్యవసాయ కూలీలుగా, కల్లుగీత కార్మికులుగా జీవనం సాగిస్తూ ఎన్నో ఇబ్బందులకు గురయ్యే వారన్నారు. ఆనాడు శెట్టిబలిజ సోదరులందరినీ సమీకరించి ఒక సంక్షేమ సంఘం గా స్థాపించారన్నారు. ఈ సంఘం ద్వారా ప్రాథమిక పాఠశాలలు, గ్రంథాలయాలు, రాత్రి పాఠశాలలు నెలకొల్పి వయోజన విద్యకు ఎంతగానో కృషి చేశారన్నారు. అంతేకాకుండా శెట్టిబలిజలతో ఓ సైన్యం తయారుచేసి భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడారన్నారు. ఆయన జయంతి రోజున ఆయన చేసిన సమాజ సేవా కార్యక్రమాలను అందరం చేసుకోవడం మన కర్తవ్యం అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో చంద్రశేఖర రావు, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, మెప్మా పిడి సాయిబాబు, డిఎస్పి లు శ్రీనివాసరావు, ధర్మేంద్ర పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో టిఎన్ టి యు సి కార్యాలయాన్ని ప్రారంభించిన చైర్మన్



**ఇబ్రహీంపట్నం, మార్చి 23(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో లో తెలుగు నాడు కార్మిక పరిషత్ నూతన కార్యాలయాన్ని కొండపల్లి మున్సిపల్ చైర్మన్ మరియు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు స్త్రీ శక్తి, మరియు దివ్యాంగ శక్తి ఉచిత బస్సు సేవలు విజయవంతంగా అమలుకావాలంటే ఆర్టీసీ సిబ్బంది సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మిక సంఘాలు రాజకీయాలకు అతీతంగా పనిచేసి కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని తెలిపారు. యూనియన్ కార్యదర్శి వై శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 90 డిపోల్లో విస్తృత సభ్యత్వం ఉన్న సంస్థకు అధికారిక గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం డిపో ఉద్యోగులకు గత ప్రభుత్వం హౌస్ రెంట్ అలవెన్స్ ను 20% నుండి 10%కి తగ్గించిన విషయాన్ని ప్రస్తావించారు. నూతన కార్యాల ఏర్పాటుకు సహకరించిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, టిడిపి నాయకులు జంపాల సీతారామయ్య, చైర్మన్ చిట్టిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి. శేషగిరి ఇబ్రహీంపట్నం డిపో అధ్యక్షులు బి కె రావు,నాయకులు రెంటపల్లి శ్యామ్ కార్మికుల పాల్గొన్నారు.

## కరూర్ వైశ్యా బ్యాంక్ వారి సౌజన్యం తో కీయోస్క్ మిషన్లు



**పెనుగంచిప్రోలు, మార్చి 23( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ప్రాంగణం నందు భక్తుల మెరుగైన సేవలు అందించే కార్యక్రమంలో భాగంగా దేవస్థాన ప్రాంగణం లో సోమవారం కరూర్ వైశ్యా బ్యాంక్ నందిగామ వారి సౌజన్యంతో కియోస్క్ మిషన్లు కార్యనిర్వహనాధికారి బి మహేశ్వరరెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్ బాబు మరియు బ్యాంక్ మేనేజర్ వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది . ఈ కియోస్క్ మిషన్లు ద్వారా ఆన్లైన్ లో అప్పటికి అప్పుడు ఫోన్ పే గూగుల్ పే మరియు ఇతర యుపి ఐ యాప్స్ ద్వారా దర్శనం టికెట్స్, సేవలు బుక్ చేసుకొనుటకు అవకాశం కలదు. భగవంతుని సేవ భక్తునికి మరింత చేరువలో ఉండాలని లక్ష్యం తో ఈ మిషన్లు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సౌకర్యమును భక్తులు ఉపయోగించుకొనవలసినదిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు భక్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు..

## పదో తరగతి హిందీ పరీక్షలో 'యం.పి.హెచ్' మెటీరియల్ ప్రభంజనం.

**గిద్దలూరు, మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో హిందీ సబ్జెక్టుకు సంబంధించి గిద్దలూరుకు చెందిన ప్రముఖ హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య (యం.పి.హెచ్) రూపొందించిన మెటీరియల్ అద్భుత ఫలితాలను సాధించింది. మార్చి 18, 2026న జరిగిన హిందీ పరీక్షలో ఈ మెటీరియల్ నుండి ఏకంగా 74 మార్కులు నేరుగా రావడం విశేషం. గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య హిందీ ఉపాధ్యాయునిగా 20 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగి ఉన్నారు. ఆయన రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా మరియు ప్రకాశం జిల్లా హిందీ అకాడమిక్ ఫోరం సభ్యులుగా సేవలందిస్తున్నారు. విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు, ఈ సంవత్సరం విద్యార్థుల కోసం బ్లూ ప్రింట్ ఆధారంగా ముఖ్యమైన మెళకువలు, వ్యాకరణాంశాలతో కూడిన 'యం.పి.హెచ్' మెటీరియల్ ని రూపొందించారు. అయితే ఈ మెటీరియల్ ఫాలో అయిన రాష్ట్ర వ్యాప్త హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థులు తమకు పరీక్షా సమయంలో ఎంతో మేలు జరిగినట్లు తెలిపారని ఉపాద్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తెలిపారు. 18.03.2026న జరిగిన హిందీ ప్రశ్న పత్రంలో ఈ మెటీరియల్ నుండి 74 మార్కులు నేరుగా, మరో 16 మార్కులు కూడా పరోక్షంగా వచ్చినట్లు ఆయన తెలిపారు. వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు (డిసిఈబి) ఆదేశాల మేరకు ఆయన తయారు చేసిన 20 మార్కుల స్లిప్ టెస్టుల నుండి కూడా 59 మార్కులు వచ్చినట్లు తెలిపారు. పదో తరగతిలో హిందీ ఫెయిల్ పర్సంటేజీని తగ్గించడమే లక్ష్యంగా మొర్రి పిచ్చయ్య చేసిన కృషి ఫలించినందుకు



ఆయన ను రాష్ట్ర వ్యాప్త హిందీ ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ ఈ విజయం నాకు చాల సంతోషాన్ని ఇచ్చినట్లు తెలిపారు.

# జిల్లా కోర్టు లో బాంబు కలకలం

● ఆందోళన చెందిన న్యాయమూర్తులు. ● జిల్లా ప్రధాన న్యాయమూర్తికి బాంబు బెదిరింపు ఈమెయిల్.



**మచిలీపట్నం మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా న్యాయ సముదాయములలో బాంబు ఉందని బెదిరింపు ఈమెయిల్ మెసేజ్ రావడం తీవ్ర కలకలం సృష్టించింది. సోమవారం కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి కు మచిలీపట్నం కోర్టులో బాంబు ఉందని ఈమెయిల్ పంపించడం తీవ్ర కలకలం రేపింది. సదురు ఈ మెయిల్ మెసేజ్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి గోపి వెంటనే కృష్ణాజిల్లా ఎస్పీ కు తెలియపరిచారు. దీనితో వెంటనే స్పందించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పోలీసులతో బాంబు స్క్వాడ్ టీం లతో తనిఖీ నిర్వహించారు. కోర్టు సముదాయంలో బాంబు ఉందని బెదిరింపు రావడంతో అక్కడున్న ప్రజలు ఒక్కసారిగా తీవ్ర ఆందోళన చెందారు.బాంబు కలకలం తో కోర్టు సిబ్బంది, ఉద్యోగులు, లాయర్లు,



న్యాయమూర్తులు ఆందోళన చెంది కోర్టు బయటే ఉన్నారు. పోలీసులు జిల్లా కోర్టులో ఉన్న మరి కొంతమంది కక్షిదారులను, ఉద్యోగులను, న్యాయమూర్తులను, న్యాయవాదులను మైక్ లో అనౌన్స్మెంట్ చేసి బయటకు పంపించేశారు. కోర్టులన్నింటిలో కక్షిదారుల కేసులను వాయిదా వేశారు. పోలీసులు, బాంబు స్క్వాడ్ టీములతో కలిసి కోర్టులను జల్లెడ పడుతూ తనిఖీ నిర్వహించారు. ప్రతి ఒక్క కోర్టులో ఉన్న బెంచ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం పోలీసులు బాంబు లేదని నిర్ధారించడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించిన మెసేజ్ కృష్ణాజిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాసం అయింది. బాంబు బెదిరింపు ఎవరైనా ఆకతాయిల పనా? లేక కావాలనే ఈమెయిల్ పంపించారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాంబు ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తికి వచ్చిన ఈమెయిల్ పై పోలీసులు దృష్టి సారించి మెయిల్ పంపించిన అగాంతకులను పట్టుకునే పనిలో కృష్ణాజిల్లా పోలీసులు నిమగ్నమయ్యారు.

## జనాభా లెక్కల పై జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి సమావేశం



**మచిలీపట్నం మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)**జనాభా లెక్కల సేకరణ ఏలాంటి తప్పులు లేకుండా వాస్తవాలను ప్రతిబింబించే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా జనాభా లెక్కల అధికారి డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ విసి హాల్లో జనాభా లెక్కల సేకరణ పై క్షేత్రస్థాయిలో ట్రైనర్లు అయిన ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ చాలా ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. జనాభా లెక్కలు సేకరించే సమయంలో చాలా జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమైనా నిర్ణయాలు తీసుకోవాలంటే జనాభా లెక్కల ఆధారంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు ఇచ్చే విషయంలో ఈ జనాభా లెక్కలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎన్ని రకాల సర్వేలు ఉన్నప్పటికీ జనాభా లెక్కల వివరాల సేకరణ చాలా ముఖ్యమన్నారు. తప్పులు లేకుండా సజావుగా జనాభా లెక్కలు సేకరించాలన్నారు. వాస్తవాలు చెబితే ప్రస్తుతం పొందుతున్న పథకాల ప్రయోజనాలు దూరం అవుతాయని అపోహ కొందరిలో ఉంటుందన్నారు. కానీ నిజానికి అటువంటిది ఏమీ ఉండదని ధైర్యంగా ప్రజలు వారి వివరాలను తెలియజేయాలన్నారు. జనాభా లెక్కల సేకరణ లో కేవలం లెక్కలు, అంకెలు మాత్రమే ఉంటాయని ఇతరత్రా మనుషుల పేర్లు ఉండవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉదాహరణకు వాయు కాలుష్యం తగ్గించాలన్న, రహదారుల విస్తరణ చేయాలన్న వాహనాల వివరాలు వాటి సంఖ్య అవసరం ఉంటుందని అదే గనుక ఆ వివరాలు ఇవ్వకపోయినా నిధులు మనకు రాకుండా పోయే అవకాశం ఉందన్నారు. జనాభా లెక్కల సేకరణకు ఓటు హక్కుకు ఎలాంటి సంబంధం లేదని నిర్భయంగా ప్రజలు వారి వివరాలను ఎన్యుమరేటర్లకు తెలియజేయాలన్నారు. ఈ తరగతుల్లో జనాభా లెక్కల సేకరణ రాష్ట్ర అదనపు సంచాలకులు ప్రసన్న కుమార్, డిఆర్వో చంద్రశేఖర రావు,, జిల్లా మాస్టర్ ట్రైనర్లు డిటిడబ్ల్యువో ఫణి ధూర్జటి, కృష్ణ విశ్వవిద్యాలయం ఆచార్య శ్రావణి, శిక్షణ పొందుతున్న పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ అమరత్వం... నేటి తరానికి స్ఫూర్తి కావాలి

**పోదూరు :మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అమర వీరుల దినోత్సవం ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ అధ్యక్షతన జరిగింది. ముందుగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సూర్య కుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచి, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చిన భగత్ సింగ్ భారత స్వాతంత్ర్యోద్యమంలో అత్యంత ప్రభావశీల విప్లవకారులలో



ఒకడు. ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్ అని పిలుస్తారు. తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ ల సహకారంతో బ్రిటీష్ వారితో వీరోచితంగా పోరాడారు. జాన్ సాండర్స్ ని,చన్నన్ సింగ్ ని హత్య చేసి దేశభక్తిని చాటుకున్నారని, తమ ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి ఉరిని ముద్దాడిన గొప్ప దేశ భక్తులని, వీరి త్యాగాలు, పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తి కావాలని అన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో కారుణ్య నియామకాలు



**మచిలీపట్నం మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ 10 మందికి సోమవారం మీకోసం సమావేశం మందిరంలో కారుణ్య నియామక పత్రాలను అందించారు. వీరిలో 7 గురు జూనియర్ అసిస్టెంట్లు, 1 స్లీపర్,1 ఆఫీస్ సబార్డినేట్, 1 సచివాలయం ఉద్యోగులుగా నియామక పత్రాలను ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదుగా 150 మంది కారుణ్య నియమక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఎప్పటికప్పుడు మృతి చెందిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబ సభ్యులతో కారుణ్య నియామకాలు చేస్తున్నామన్నారు. ఒక ఉద్యోగి ప్రభుత్వం కోసం పనిచేస్తూ మృతిచెందినప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకొని ఉద్యోగాన్ని కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగులకు ప్రమోషన్లు కూడా కల్పిస్తున్నామన్నారు. ఉద్యోగులకు గ్రీవెన్స్ కూడా నిర్వహిస్తున్నామని చిత్తశుద్ధితో ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.

## కృష్ణా యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల స్మరణ దినోత్సవం.



**మచిలీపట్నం మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో షహీద్ దివస్ పేరిట అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా ఆర్ విజయ్ కుమారి మాట్లాడుతూ 1931 లో నిస్వార్ధంగా స్వాతంత్ర పోరాటంలో ప్రజల పక్షాన పోరాడుతున్న భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు వంటి యోధులను బ్రిటిష్ ప్రభుత్వం నిరంకుశంగా ఉరి తీసిన వైనాన్ని నిరసిస్తూ ప్రతి సంవత్సరం భారతీయులందరూ అమరవీరుల దినోత్సవాన్ని ఒక సంస్మరణ దినంగా జరుపుకుంటున్నామన్న విషయాన్ని విద్యార్థులకు విశదీకరించారు... ఆ ఘటన జరిగిన సమయానికి భగత్ సింగ్ కి కేవలం 23 ఏళ్లు మాత్రమేనని, అలాంటి త్యాగధానులను ఆదర్శంగా తీసుకుని నేటి యువత అభ్యుదయ భావజాలంతో ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పారు... ఇంకా ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా పి గోపి, ఆర్ దుర్గాప్రసాద్, కె కవిత, రంగ శ్రీ ఇతర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా... గ్రామంలో రగడ



**పెనుగంచిప్రోలు, మార్చి 23( వార్త ప్రభ )**అక్రమ ఇసుక తరలింపును అధికారగణం అడ్డుకోవడం లేదని గ్రామాలల్లో విమర్శిస్తున్నారు. వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామంలో అక్రమ ఇసుక తరలింపు విషయంలో అడ్డుకున్న స్థానికులు. అక్రమ ఇసుక ట్రాక్టర్ లు అధిక వేగంతో టేప్ రికార్డులు హోరెత్తించే ధ్వనులు, ఓవర్ లోడ్ చేసుకుని పట్టాలు కప్పుకుని పోకుండా వెళ్తున్నారని, ఇసుక రోడ్ మీద వెళ్తున్న వారికి ఇబ్బందికరంగా ఉంటుంది. మున్నేరునది నుంచి అధికార పార్టీని అడ్డుపెట్టుకుని కొందరు ఇసుకను తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్నారు . అక్రమ ఇసుక తరలింపుతో అవరోధాలు కలుగుతున్నాయని మరో వర్గంకు చెందిన వ్యక్తులు అక్రమ ఇసుక తరలింపును అడ్డుకొన్నారు. కొద్దిసేపు వాగ్వాదం అనంతరం ఇసుక నింపిన ట్రాలీని అక్కడే వదిలి అక్రమార్కులు పరారయ్యారు. ఈ విషయంపై గ్రామస్తులు కొందరు మాట్లాడుతూ కాసులకు కక్కుర్తి పడి రాత్రిపగలు తేడాలేకుండా అధికారులను అడ్డుపెట్టుకొని గ్రామమధ్యలో నుంచి ఇసుక ట్రాక్టర్లను రాకపోకలు సాగిస్తున్నారని, వాటివల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని భయాందోళనగా ఉంటుందన్నారు. పోలీసులు గాని, అధికారులు గానీ అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వారు ఖాళీ ట్రక్కులు తెచ్చి కొందరికి అప్పగిస్తే ఇసుక నింపి అప్పగిస్తే ఒక్కొక్క దానికి సుమారు మూడు వేలు వస్తున్నాయని, ఇలా రోజుకు పదులు సంఖ్యలో ట్రక్కుల్లో తెలంగాణకు పంపి రోజుకు సుమారు లక్షల్లో ఇసుక అక్రమరవాణా బకాసురులు జేబుల్లోకి వెళుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వారికి సంబంధిత అధికారులు అండదండలు పుష్కలంగా ఉంటున్నాయని అందుకే ఇసుక ను తెలంగాణ కు తరలి పోతుంది అన్ని గ్రామస్తులు బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నారు.

# ఏరియా హాస్పిటల్‌లో త్వరలో 'క్యాత్ ల్యాబ్' ప్రారంభం!!

**సింగరేణి ఆసుపత్రిలో అత్యాధునిక గుండె వైద్య సేవలు**
**రెనే హాస్పిటల్ భాగస్వామ్యంతో కార్మికులకు మెరుగైన వైద్యం**
**ల్యాబ్ పురోగతిని పరిశీలించిన డాక్టర్ల బృందం**
**సీఎంఓ డా. కిరణ్ రాజ్ కుమార్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: మార్చి 23 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి రామగుండం ఏరియా హాస్పిటల్‌లో త్వరలో ప్రారంభం కానున్న అత్యాధునిక క్యాత్ ల్యాబ్ ఏర్పాటుపై సోమవారం సింగరేణి మెయిన్ హాస్పిటల్ సీఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెనే హాస్పిటల్ ప్రతినిధులు, వెండర్లతో భేటీ అయి, ల్యాబ్ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్మిక కుటుంబాలకు మెరుగైన గుండె సంబంధిత వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ క్యాత్ ల్యాబ్‌ను అతి త్వరలోనే ప్రారంభించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి, వైద్యులు బాలకోటయ్య, అంబికా, రాజేశ్వర్ రావు, రమేష్, ఇతర వైద్య బృందం పాల్గొని ల్యాబ్ నిర్వహణపై చర్చించారు. రామగుండం ఏరియా కార్మికులకు ఈ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర సమయాల్లో మెరుగైన చికిత్స లభిస్తుందని వైద్యులు ధీమా వ్యక్తం చేశారు.మెదక్ ఎంపీ మాధవనేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శేరిలింగంపల్లి,మార్చి 23 (వార్తాప్రభ):మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నానక్‌రామ్‌గూడలోని నివాసంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా రఘునందన్ రావు ప్రజల సేవలో ప్రత్యేక స్థానం సంపాదించారని పేర్కొంటూ ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శేఖర్, అరుణ్ గౌడ్,సుమన్, రంగస్వామి,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్త ప్రాణకోటికి నీరు జీవనధారం.

- నీటిని వృధా చేయరాదు, పొదుపుగా వాడుకోవాలి.
- మారి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సుచరిత.
- నీరు జీవాధారం. సంరక్షించడం మన కర్తవ్యం.
- నందమూరి నగర్ లో అవగాహన సదస్సు.





**జవహర్ నగర్, మార్చి 23:(వార్తా ప్రభ)** సమస్త ప్రాణకోటికి నీరు జీవనధారమని, నీటిని వృధా చేయకుండా, పొదుపుగా వాడుకోవాలని మారి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సుచరిత అన్నారు. సోమవారం జవహర్ నగర్ లోని నందమూరి నగర్ లో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిలో లభించే అతిముఖ్యమైన సహజ వనరుల్లో నిరు ఒకటని, మానవ ఆరోగ్యం, వ్యవసాయం, పరిశ్రమలు, పర్యావరణ వ్యవస్థల సమతౌల్యానికి ఇది అత్యంత అవసరమన్నారు. నీటి ప్రాముఖ్యత, దాని సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ఏటా మార్చి 22న 'ప్రపంచ నీటి దినోత్సవం'గా నిర్వహిస్తారన్నారు. నీటి ప్రాముఖ్యతను చాటిచెబుతూ, భావి తరాలకు జల వనరులను అందించాలని, నీరు లేకుండా జీవం లేదని, అయినప్పటికీ, మనం నీటిని చాలా నిర్లక్ష్యంగా వాడుతున్నాం. కొన్నిసార్లు అవసరం లేకుండా నీటిని వృథా చేస్తున్నాం. ఇది భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. మన దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోంది. ఇది మనకు ఒక హెచ్చరిక. ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే, రాబోయే తరాలు నీటి కొరతతో బాధపడాల్సి వస్తుందన్నారు.కాబట్టి, మనం అందరం కలసి నీటి సంరక్షణకు కట్టుబడాలి. చిన్న చిన్న చర్యలతోనే పెద్ద మార్పు తీసుకురాగలమని సూచించారు. వర్షపు నీటిని నిల్వ చేయాలని, చెట్లను నాటి, నీటి వృథాను తగ్గించాలి. నేడు మారుతున్న వాతావరణ పరిస్థితులు, అడుగంటుతున్న భూగర్భ జలాల దృష్ట్యా ప్రతి ఒక్కరూ నీటి పొదుపును ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.నీటిని వృథా చేయమని, పొదుపుగా వాడుతామని కమ్యూనిటీ సభ్యులందరితో ప్రతిజ్ఞ చేయించి, అవగాహన ర్యాలీ కాలనీ పరిసరాల్లో ప్లకార్డులతో నిర్వహించారు. ఆదర్శవంతమైన కమ్యూనిటీగా ఎదగాలంటే కేవలం నీటి సంరక్షణే కాకుండా, పర్యావరణం, పరిశుభ్రత మరియు సామాజిక బాధ్యత వంటి అంశాలపై కూడా అవగాహన ఉండాలని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్తీక్, జవహర్ నగర్ ఎస్ఐ వేణుమాధవ్, నందమూరి నగర్ కాలనీ అధ్యక్షుడు పల్లెర్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు రాంనర్సయ్య, మాజీ వార్డ్ మెంబర్ గజ్జెల్లి రామచందర్, అలివేలుమంగ, కల్పన, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ కి ఏమైంది.?

- అది తెలంగాణ ధూంధాంలా మారి రుణ ధ్వని చేస్తుంది...
- క్రాంతి కళాబృందం వి. వెంకటాచారి





**జవహర్ నగర్, మార్చి 23:(వార్తా ప్రభ)**తెలంగాణ మల్లొక సారి ధూమ్ ధామ్ చేస్తే ఎట్లుంటుంది? జై తెలంగాణ నినాదం తన అస్తిత్వ సమస్యకు పరిష్కారం కోసం మళ్లీ నివదిస్తే ఎట్లుంటుంది ? తెలంగాణ ఉద్యమ పోరునావా లో దునికి నట్లుగా ఉంటుంది, పాలకుల గుండెల్లో గుబులు పుట్టించినట్టుగా ఉంటుంది,అయితే జవర్ నగర్ కి ఏమైంది ? అది ఎందుకు నినదిస్తుంది ? అనిక్రాంతి కళా బృందం వి. వెంకటాచారి ఆధ్వర్యంలో ఒక కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క మరియు ప్రజావాగ్గేయకారుడు సంజీవ్ పాల్గొని వారు మాట్లాడుతూహైదరాబాద్ ను ఆనుకుని ఉన్న జవర్ నగర్ జిహెచ్ఎంసి లో భాగంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లో రెండు డివిజన్లుగా అవతరించింది. 90 కాలనీలు 3 లక్షలా జనాభా ఇప్పుడు స్వచ్ఛమైన గాలి కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం ఆరాట పడుతుంది, జవహర్ నగర్ లో డంపింగ్ యార్డ్ 339 ఎకరాలల్లో విస్తరించి ఉంది. మొత్తం హైదరాబాద్ సిటీ చేత్త అంత ఇక్కడే( రాంకీ సంస్థ )డంపు చేస్తుడడం వల్ల ఈ పరిసర ప్రాంత ప్రజలు, దుర్గంధ భరితమైన, విషవాయువుల మధ్య అనేక అనారోగ్య సమస్యలతో రోజు పోరాడుతూ జీవిస్తున్నారు, ప్రతి సారి ఓట్లకు వచ్చిన పాలకులను అడుగుతున్నారు ? డంపింగ్ యార్డ్ దుర్గంధ భరిత గాలి వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే రాజకీయ నాయకులు కూడా చర్యలు తీసుకుంటామనీ హామీ ఇస్తారు ? గెలిచిన తర్వాత మర్చిపోతారు,అదే కాదు ఇక్కడి ప్రజలకు భూమి పై హక్కు లేదు, అంతా అసైన్డ్ ల్యాండ్ (రికార్డ్ లో మాత్రమే), ప్రజలకు పట్టా భూములు కాదు, ఇక్కడ రియల్ ఎస్టేట్ బ్రోకర్ల, రాజకీయ నాయకుల పెత్తనం మాత్రమే ఉంటుంది, ఇక్కడి యువత గంజాయి, డ్రగ్స్, మద్యం మత్తులో తూగుతున్నది,హైదరాబాద్ క్రైమ్ రేట్లు మొదటి స్థానంలో జవహర్ నగర్ ఉంది, 350 కి పైగా బెల్ట్ షాపులు ఇక్కడ ఉన్నాయి, మహిళల పై హత్యాచారాలు, దొంగతనాల కేసులు, ప్రతి రోజు ఏదో ఒక సందర్భంలో బయటకొస్తున్నాయి,మద్యం మత్తులో యువత తాగుతుంటే ? రాజకీయ నాయకులు ధనర్జన మత్తులో ఉన్నారు ? అందుకే జవార్ నగర్ కి ఏమైంది ? ఆ జన దారి ఏటువైపు ? దుర్గంధ భరిత జీవనమా ? స్వేచ్ఛ వాయువు కోసం సమరమా ? అని...క్రాంతి కళాబృందం వ్యవస్థాపక అధ్యక్షులు వి, వెంకటాచారి తన సామాజిక బాధ్యత గా గత 27 సంవత్సరాల నుండి ఈ సమస్య పై తన గళాన్ని వినిపిస్తూనే ఉన్నాడు, అతనికి తోడుగా కొంత మంది సామజిక కార్యకర్తలు కూడా పోరాడుతూనే ఉన్నారు, అయినా పాకులకు సోయి లేదు, ఇక్కడి ప్రజల ఓట్ల మీద ఉన్న సొయి వారి సమస్యలపై లేదు,హైదరాబాద్ చెత్తనంతా ఈ ప్రాంతంలో కుమ్మరిస్తున్నప్పుడు ఇక్కడి ప్రజల ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించే బాధ్యత కూడా మన పాలకులకు ఉంటుంది కదా ? వీళ్ళేం నేరం చేశారు ? ఈ ప్రాంతంలో వాళ్లు జీవించడమే నేరమా ? ఇక్కడి జనాన్ని సోయిలో ఉండ కుండా చేయడానికి పాలకులు మద్యం మత్తులో ఉంచుతున్నారా ? యువత మెదళ్లకు నిషా ను ఎక్కిస్తున్నారా ? బంగారు తెలంగాణా అంటూ ఊదర గొట్టిన పాలన...? దాని నుంచి మార్పు జరిగిన పాలన లో కూడ మారనీ బ్రతుకులే....?అందుకే జవహర్ నగర్ ధూమ్ ధామ్ చేస్తుంది, విష వాయువుల నుంచి స్వేచ్ఛ వాయువు దిశగా పోరాట గాలిని తెలంగాణ అంతట వ్యాపించాలనీ గళం ఎత్తుతున్నది.. అని సభాముఖంగా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో....కారింగుల శంకర్ గౌడ్ ప్రపుల్ రాంరెడ్డి మల్లెపూల శ్రీకాంత్ సిహెచ్ దశరథ ఎస్కే మీరాఎన్ వై అశోక్ ప్రజా గాయని నిర్మలకుతాడిముఖేష్ సుధాకర్ తెలంగాణ సినిమా వేదిక .లారా నిహారిక గౌడ్ జంగిలి శ్రీనివాస్ మంగళంపల్లితిరుపతిఆంజనేయులు డప్పు ప్రకాష్ ప్రజలు, ప్రజా కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలలకు నీరే ప్రాణాధారం

- సూరారం కాలనీ జెడ్పీ హైస్కూల్‌లో ప్రపంచ నీటి దినోత్సవం
- విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు - బహుమతుల ప్రదానం.
- వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపాలి - కోల రవీందర్ ముదిరాజ్.
- కాంక్రీట్ జంగల్ వల్ల భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని ఆవేదన.



**కుత్బుల్లాపూర్/సూరారం, మార్చి 23, (వార్తాప్రభ):**ప్రపంచ నీటి పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకొని సూరారం కాలనీలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం విద్యార్థులకు నీటి ఆవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**నీటిని పొదుపు చేయకపోతే భవిష్యత్తు శూన్యం** ఈ సందర్భంగా రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వర్షపు నీరే మనందరికీ జీవనాధారమని, దానిని కాపాడుకోవడం మన కనీస ధర్మమని పేర్కొన్నారు. నేడు నగరం కాంక్రీట్ జంగల్‌గా మారడం వల్ల నీరు భూమిలోకి ఇంకే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇంకుడు గుంతల ద్వారా నీటిని భూమిలోకి పంపకపోతే, 600 అడుగుల బోరు వేసినా చుక్క నీరు దొరకని పరిస్థితి వస్తుంది. భవిష్యత్తులో రక్తం దొరుకుతుందేమో కానీ, నీరు దొరకని భయంకర పరిస్థితులు ఏర్పడవచ్చు" అని విద్యార్థులను హెచ్చరించారు. ఒక కేజీ బియ్యం పండించడానికి 250 లీటర్ల నీరు అవసరమని, ప్రతి చుక్కను పొదుపుగా వాడాలని సూచించారు.

**చిన్న మార్పులతో పెద్ద ఫలితాలు**స్కూల్ హెడ్మాస్టర్ పుణ్యవతి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి భోజనం చేసిన తర్వాత గ్లాసులో నీరు తీసుకుని మొక్కలు ఉన్న చోట చేతులు కడుక్కోవాలని, తద్వారా నీరు మొక్కలకు అందుతుందని సూచించారు. ఇంట్లో ఫంక్షన్లు ఉన్నప్పుడు చిన్న గ్లాసులు వాడాలని, బట్టలు ఉతికిన నీటిని మరుగుదొడ్ల శుభ్రతకు వాడాలని రవీందర్ ముదిరాజ్ మరికొన్ని ఆచరణాత్మక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, నాగరాజు, మహేష్ బాబు, ఝాన్సీ మేడం మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన బీసీ వై పార్టీ నాయకులు.

- బీసీల డిమాండ్లు నెరవేర్చకుంటే ఆమరణ నిరాహార దీక్ష బీసీవై పార్టీ హెచ్చరిక
- బీసీ సమస్యలపై మార్చి 31లోగా నిర్ణయం తీసుకోవాలని డిమాండ్.





**మచిలీపట్నం మార్చి 23 (వార్తా ప్రభ ప్రతినిధి)** వెనుకబడిన తరగతుల (బీసీల) హక్కుల సాధన కోసం వారి సర్వతోముఖాభివృద్ధి కోసం భారత చైతన్య యువజన పార్టీ ( బీసీవై పార్టీ) పోరాటాన్ని ఉధృతం చేసింది. సోమవారం మచిలీపట్నంలోని కలెక్టరేట్‌లో కృష్ణా జిల్లా కలెక్టర్‌కు పార్టీ ప్రతినిధులు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లవుతున్నా బీసీలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఇంకా వెనుకబడే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నిర్వహించిన 'బీసీ సింహ గర్జన' సభలో బీసీల అభ్యున్నతి కోసం తీసుకున్న 5 కీలక డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ పద్ధతిలో బీసీ కుల గణనను వెంటనే చేపట్టాలి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు వారి జనాభా ప్రాతిపదికన 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. నిధులు లేక నిర్వీర్యమైన బీసీ కార్పొరేషన్లకు వెంటనే నిధులు విడుదల చేసి, పెండింగ్ పథకాలను అమలు చేయాలి అని ఈ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించడానికి మార్చి 31 వరకు గడువు ఇస్తున్నట్లు పార్టీ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఒకవేళ ప్రభుత్వం మొండివైఖరి ప్రదర్శిస్తే, పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 నుండి శాంతియుత మార్గంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు హెచ్చరించారు. బీసీల ఆకాంక్షలను గుర్తించి ప్రభుత్వం తక్షణమే సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసివై పార్టీ కృష్ణా జిల్లా అధ్యక్షులు కోన నాగార్జున, అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు బొల్లా ఫణి బాబు, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు అనగాని రాంప్రసాద్, గుడివాడ నియోజకవర్గం యూత్ కన్వీనర్ బోయిన బిక్షం యాదవ్, కృష్ణాజిల్లా యూత్ కో కన్వీనర్ దన్నే రవిశంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీ ముట్టడికి యత్నం .."బిజెపి నేత రవికుమార్ యాదవ్ అరెస్ట్



**శేరిలింగంపల్లి,మార్చి 23 (వార్తాప్రభ):**కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరసనగా నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి ఇంచార్జి రవికుమార్ యాదవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుతో కలిసి ముట్టడికి ప్రయత్నించగా అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.హామీలు నెరవేర్చే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల నాణ్యతపై దృష్టి సారించండి.

**గుత్తేదారులకు, అధికారులకు మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచన**



**శేరిలింగంపల్లి,మార్చి 23 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ ఏ బ్లాకులో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ పరిశీలించారు.పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత ఇంజినీర్లు, కాంట్రాక్టర్లకు సూచించారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు లోపాలేకుండా,సమయానికి పూర్తి చేయాలని ఆయన తెలిపారు.ఈ రోడ్ల నిర్మాణంతో కాలనీ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని చెప్పారు. గతంలో వర్షాకాలంలో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని మన్నికైన రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.రోడ్ల నిర్మాణంతో రోజువారీ రాకపోకలు సులభతరం అవుతాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే గాంధీ, మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ సహకారంతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే.శివకుమార్, తిరుపతి యాదవ్, టీవీ రమణ, ప్రసాద్ రావు, రత్న రాజు, డా. మల్లేష్, విజయ్ కుమార్ రెడ్డి, షేక్ రఫీ, విజయ లక్ష్మి, రెహమాన్, వాజీద్, రామకృష్ణ, ధనుంజయ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ "మాతృమూర్తి" జి చంద్రకళమ్మకు ఘన నివాళి



**శేరిలింగంపల్లి,మార్చి 23 (వార్తాప్రభ):**చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జి. రంజిత్ రెడ్డి మాతృమూర్తి జి. చంద్రకళమ్మ మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.జూబ్లీహిల్స్‌లోని వారి నివాసానికి వెళ్లిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ,స్పీకర్ గడ్డం ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ చంద్రకళమ్మ మరణం తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## మెదక్ ఎంపీ మాధవనేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,మార్చి 23 (వార్తాప్రభ)** :మెదక్ ఎంపీ మాధ వనేని రఘునందన్ రావు పుట్టినరోజు సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నానక్‌రామ్‌గూడలోని నివాసంలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా రఘునందన్ రావు ప్రజల సేవలో ప్రత్యేక స్థానం సంపాదించారని పేర్కొంటూ ఆయనకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శేఖర్, అరుణ్ గౌడ్,సుమన్, రంగస్వామి,నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో కూడ ఎన్టీ, ఎస్. ఎన్టీ, డి. ఎన్టీ. సర్టిఫికెట్ ఇప్పించండి

**-సంచార జాతుల సంఘం**



**పెనుగంచిప్రోలు, మార్చి 23( వార్త ప్రభ )** కేంద్ర ప్రభుత్వం సంచార జాతులు( నొమదిక్ ట్రైబస్ , సెమీ నొమదిక్ ట్రైబస్ మరియు డి – ట్రైబస్ ) వర్గానికి చెందిన ప్రజలకు గుర్తింపు సర్టిఫికెట్లు జారీ చేయవలసిందిగా సంబంధిత శాఖలకు ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసినది. అదే విధంగా ఆంధ్ర రాష్ట్రంలో కూడా ఎన్ టి, ఎస్ ఎన్ టి,– డిఎన్టి సర్టిఫికెట్స్ ఇప్పించవలసినదిగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితకు సంచార జాతుల సంఘం అధ్యక్షుడు పూసల రవి మరియు పెనుగంచిప్రోలు మండల సంచార జాతుల సంఘం అధ్యక్షులు కంభం చిరంజీవి మరియు సంఘం సభ్యులు కలిసి సోమవారం సమర్పించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ టి, ఎస్ ఎన్ టి, డి ఎన్ టి సర్టిఫికెట్లు దేశంలో కొన్ని రాష్ట్రాలు ఇస్తున్నప్పటికీ మన రాష్ట్రంలో జారీ చేయకపోవడం వల్ల విద్య ఉద్యోగాలు రిజర్వేషన్లు మరియు వివిధ సంక్షేమ పథకాలు ప్రయోజనం పొందలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధంగా పరిశీలన చేసి మన రాష్ట్రంలో కూడా ఎన్టీ , సంట్ , డి. ఎన్టీ సర్టిఫికెట్లు ఇప్పించవలసిందిగా మంత్రిని కలిసి విజ్ఞప్తి చేయడమైనది.ఈ కార్యక్రమంలో కంభం చిరంజీవి, పెనుగంచిప్రోలు సంచార జాతుల సంఘం అధ్యక్షుడు తన్నీరు బాబు, దాసర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి ఉగాది పురస్కార గ్రహీత గద్వాల సోమన్నకు సన్మానం





**కర్నూలు,మార్చి 23 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని జడ్పీహెచ్ స్కూల్ నాగలదిన్నెలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ బాలసాహిత్యవేత్త,బహు గ్రంథ కర్త,బాలబంధు గద్వాల సోమన్నను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారం -2026 ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు చేతుల మీదుగా విజయవాడలో అందుకోవడం విదితమే.ఈ సందర్భంగా తాను పని చేస్తున్న నాగలదిన్నె జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ అద్దేపల్లి



జాన్సన్, తోటి ఉపాధ్యాయులు విద్యార్థుల సమక్షంలో ఆయనను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయి అవార్డు రావడం పాఠశాలకు గర్వకారణం అన్నారు. గణితోపాధ్యాయుడు,కవి గద్వాల సోమన్న అవిరళ కృషిని ప్రశంసించారు. అదే విధంగా పలు ప్రాంతాల వారు పురస్కార గ్రహీత గద్వాల సోమన్న సత్కరించి, తమ అభిమానం చాటుకోవడం విశేషం.

# ఫిన్‌టెక్ ఆవిష్కరణలే భవిష్యత్ వ్యాపారాలకు దిశా నిర్దేశం : ప్రొఫెసర్ రఘు కొర్రపాటి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభం**





**అమరావతి,మార్చి 23 (వార్తాప్రభ) :** ఫిన్‌టెక్ రంగంలోని ఆవిష్కరణలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మారుస్తున్నాయని, డిజిటల్ పేమెంట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్ టెక్నాలజీలు భవిష్యత్ వ్యాపారాలకు కీలకమవుతాయని అమెరికాలోని వాల్డెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రఘు కొర్రపాటి తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రూసా 2.0 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఫిన్‌టెక్ ఇన్నోవేషన్స్ అండ్ బిజినెస్ అప్లికేషన్స్" అనే మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును సోమవారం ప్రారంభించారు. డా. ముల్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ మరియు కామర్స్ ఎ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం సంయుక్తంగా ఈ సదస్సును డా. హెచ్.హెచ్. డిచిమాన్, డా. జాన్ డేవిడ్ ఆడిటోరియంలో నిర్వహించింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ కె. గంగాధరరావు మాట్లాడుతూ, విద్యా రంగం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మారాలని, విద్యార్థులు ఆధునిక ఫిన్‌టెక్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఎల్ట్రానిక్స్ సిస్టమ్స్ సీఈఓ ఎ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రామకృష్ణ మాట్లాడుతూ, ఫిన్‌టెక్ రంగంలో స్టార్టప్స్‌కు విస్తృత అవకాశాలు ఉన్నాయని, యువత సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు. కీనోట్ స్పీకర్లలో అల్కా మెహతా (పేయిడ్ పేమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్థాపకురాలు & సీఈఓ) డిజిటల్ పేమెంట్ వ్యవస్థల అభివృద్ధిపై మాట్లాడగా, రోబిన్స్ జాయ్ (నిప్పాన్ మ్యాచువల్ ఫండ్స్ ఇండియా లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ & రీజినల్ హెడ్) పెట్టుబడి ధోరణులపై వివరించారు. డా. ఎం. ఉమ మహేశ్వరరావు (ఇన్ఫోసిస్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్) ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో టెక్నాలజీ వినియోగంపై మాట్లాడారు. ఇతర ప్రముఖుల్లో కే. ప్రేమ్ కుమార్ (ఎర్నెస్ట్ & యంగ్ సీనియర్ చీఫ్ ఫైనాన్షియల్ అనలిస్ట్), వెంకట రమణ గోసావి (ఇన్ఫోసిస్ ఫినాకిల్ గ్లోబల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్), ఎం.వి.వి.ఎన్. పాత్రుడు (వైట్ షీల్డ్ ఇన్స్యూరెన్స్ బ్రోకర్స్), డా. వెంకట్ ఇంకుర్తి (ఫైనాన్షియల్ కన్సల్టెంట్), జయశ్రీ వెంకటేష్ (బ్యాంక్ ఆఫ్ టోక్యో సీనియర్ బ్యాంకింగ్ ప్రొఫెషనల్), ప్రొఫెసర్ రత్నాకర్ డి.బి. (ఐఎంఆర్ఎఫ్ ఫౌండేషన్ చైర్మన్), శివ ప్రసాద్ (హెచ్‌సీఎల్‌టెక్ విజయవాడ సెంటర్ హెడ్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ ఆర్. శివరామ ప్రసాద్ (కాన్ఫరెన్స్ డైరెక్టర్, డీన్ -- కామర్స్ ఎ మేనేజ్‌మెంట్ స్టడీస్) మరియు ప్రొఫెసర్ ఎల్. ఉదయ్ కుమార్ (ప్రిన్సిపల్ ఇన్‌చార్జ్, ఆర్ట్స్, కామర్స్ ఎ లా కాలేజ్) సమన్వయం చేశారు. ఈ సదస్సుకు పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హాజరయ్యారు.

# పశు సంరక్షణతో రైతు కుటుంబానికి ఆర్థిక బలం

- రైతు- పశుసంపద అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం
- రైతు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి
- కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్







**రామచంద్రపురం,మార్చి 23 (వార్తాప్రభ) :** పశు సంరక్షణతోనే రైతుల కుటుంబాలకు ఆర్థిక బలం చేకూరుతుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. వెల్ల గ్రామంలో మార్కెట్ కమిటీ ద్రాక్షారామ ద్వారా జరిగిన ఉచిత పశువైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షుడు బలుసు శివప్రసాద్,వెల్ల గ్రామం ప్రెసిడెంట్, ఎంపీటీసీ, కూటమి పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రైతులకు ఉచితంగా మినరల్ మిక్చర్, డి వార్మింగ్, లివర్ టానిక్స్, ముఖ్య అతిథులు చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ వెల్ల గ్రామానికి మార్కెట్ కమిటీ ద్వారా సమకూర్చే 15 వేల రూపాయల మందులు వెల్ల గ్రామానికి కేటాయించడం జరిగిందన్నారు. ఇక్కడ పశు సంపద ఎక్కువగా ఉన్నందువలన రైతులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని, పాడి పరిశ్రమ అభివృద్ధి చేయడానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన ఈ ఉచిత ఫెర్టిలిటీ అండ్ హెల్త్ క్యాంపు రైతులందరూ ఉపయోగించు కోవాలన్నారు. పశు ఆరోగ్య సమస్యలు ఈ క్యాంపు ద్వారా ఉపయోగి ంచుకొని రైతులు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెల్ల చాలా పెద్ద గ్రామం, అలాగే రైతులు కూడా ఇక్కడ ఎక్కువమంది ఉన్నారు కాబట్టి ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన మండల తాసిల్దార్





**విస్సన్నపేట,మార్చి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి చలివేంద్రాన్ని ప్రారంభించారు. మండలంలో మారుమూల ప్రాంతాల నుండి పలు సమస్యలపై ప్రజలు మండల కార్యాలయానికి వస్తారని వారి దాహార్తి తీర్చే లక్ష్యంగా స్వచ్ఛమైన చల్లని నీరు అందించే లక్ష్యంగా మట్టి కుండలు ఏర్పాటు చేశామని ఎమ్మార్వో చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బెంగాలీ షా బాబావలి దర్గా ఉరుసు మహోత్సవాల్లో మండలి వెంకట్రామ్



**కోడూరు, మార్చి 23 (వార్తాప్రభ) :** కోడూరు మండలం లింగారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద గుడుమోటు గ్రామంలోని హజరత్ బెంగాలీ షా బాబావలి దర్గా ఉరుసు మహోత్సవాలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ దర్గాను దర్శించుకుని, చాదర్, గంధం సమర్పించారు. దర్గా ముజావర్లు బాబా ఆశీస్సులు ఎమ్మెల్యే కుటుంబానికి లభించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేసి బాబా ప్రసాదం అందచేశారు. కుల, మతాలకు అతీతంగా దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు బాబా ఉరుసు మహోత్సవాల్లో పాల్గొనడం మతసామరస్యానికి ప్రతీక అని వెంకట్రామ్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి శ్రీదుర్గ, గ్రామ ప్రముఖులు యర్రంశెట్టి దామోదర్, ఉప సర్పంచ్ డాక్టర్ బషీర్ మొహిద్దీన్, కూటమి నాయకులు కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), ముద్దినేని చంద్రరావు, దాసరి వెంకట కృష్ణారావు, చిట్టిప్రోలు మనీష్, షరీఫ్, ఖయ్యూం, ఇమ్రాన్, రెహమాన్, జరుగు పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యువత అధ్యక్షులు ప్రసాద్ కు టీడీపీ నేతల పరామర్శ



**కోడూరు, మార్చి 23 (వార్తాప్రభ) :** కోడూరు మండల తెలుగు యువత అధ్యక్షులు కూరాకుల ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయప డ్డారు. సోమవారం ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్న కూరాకుల ప్రసాద్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అప్పికట్ల రవీంద్ర, రేపల్లె ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ముగుసిన గంగానమ్మ గ్రామోత్సవం

**కోడూరు, మార్చి 23 (వార్తాప్రభ) :** గ్రామోత్సవం ముగించుకుని ఆలయంలోకి పునరనః ప్రవేశం చేసిన చిన్న అమ్మవారు.. అమ్మవారిని గ్రామోత్సవాన్ని అడుగు అడుగునా భక్తులు ముందుకు సాగనివ్వక పోవడం తో 18 గంటలు లేటుగా ఆల యానికి చేరుకున్న అమ్మవారు. అమ్మవారి గ్రామోత్సవాన్ని( జాతరను) విజయవంతం చేయడానికి పూర్తి సహకారాలు అందించిన కోడూరు ఎస్సై చాణిక్య మరియు సిబ్బంది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయం లోకి స్వాగతించి, నైవేద్యం సమర్పించిన ఆలయ కొమ్మూరు శ్రీనివాస శర్మ, ఆలయ ధర్మకర్త కోట యుగంధర రావు.



# విద్యుత్ బైక్‌లో మట్టలు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



**గుడివాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** విద్యుత్ బైక్‌లో మట్టలు వెంటనే బైక్ వదలి పెట్టిన వాహనదారుడు సమాచరం అందుకుని ఫైర్ సిబ్బంది మట్టలు అదుపులోకి తీసుకు వచ్చారు. సోమవారం స్థానిక ఫ్లై ఓవర్ బిడ్జిపై ఎలక్ట్రికల్ బైక్ నుండి మట్టలు వ్యాప్తి చెందడంతో వాహనదారుడు బైక్‌పై నుండి దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. సేకరించిన వివారల ప్రకారం పట్టణానికి చెందిన మహిళ బైక్‌పై వస్తుండగా బైక్ నుండి పోగలు రావడంతో గుర్తించి బైక్‌ను నిలుపదల చేసినట్లు, వెంటనే మట్టలు రావడంతో స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచరం అందించడంతో వెంటనే స్పందించిన ఫైర్ అఫిసర్ తన సిబ్బందితో ఫ్లై ఓవర్ బిడ్జిపై మట్టలు వస్తున్న ఎలక్ట్రిల్ బైక్‌కు మట్టలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చింది.



**కంకిపాడు/పెనమలూరు,మార్చి 23 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నాయి బ్రాహ్మణులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ అన్నారు. మండల కేంద్రమైన కంకిపాడులో సబ్ స్టేషన్ లో ఏఈ అశోక్ కుమార్ కి నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు, అధికార ప్రతినిధి తుమ్మలపల్లి హరికృష్ణ, బీసీ సెల్ నాయకులు వణుకూరి విక్రం కూటమి ప్రభుత్వం సెలూన్ షాపులకు ప్రకటించిన ఉచిత 200 యూనిట్లు అమలు చేయాలని కోరుతూ అప్లికేషన్లు అందజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి హరికృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ 200 యూనిట్లు ఉచిత కరెంటును ఏప్రిల్ నెల నుంచి అమలు చేస్తున్నట్లు ప్రకటించడం బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అర్హత కలిగిన నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులు వారు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. విక్రమ్ మాట్లాడుతూ 200 యూనిట్లు ఉచిత యూనిట్ కరెంటును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అమలు చేసినందుకు నాయి బ్రాహ్మణ సంఘం తరపునుంచి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టూరి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పులి శ్రీనివాసరావు, నాయి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు గాజుల పల్లి కోటయ్య, శ్రీను,రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీస్ ఖో - ఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు కాంస్య పతకం





**గుడివాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** సివిల్ సర్వీస్ ఖో - ఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్‌కు కాంస్య పతకం సాధించడం అభినందనీయమాని రాష్ట్ర ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షా, కార్యదర్శులు మడక ప్రసాద్, కె.హనుమంతరావు, జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పుణేలోని శ్రీశివ్ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసు పురుషుల ఖో - ఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు కాంస్య పతకం సొంతం చేసుకుందన్నారు. లీగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు 25-22 స్కోర్‌తో బెంగళూరు పైన 25-8 స్కోర్‌తో కర్ణాటక పైన 20-4 స్కోర్‌తో పుదుచ్చేరి పైన,25-4 స్కోర్‌తో మధ్యప్రదేశ్ పైన ఏకపక్ష విజయాలు సాధించి క్వార్టర్ ఫైనల్స్‌కి చేరుకుందన్నారు. క్వార్టర్ ఫైనల్లో ఆర్ సి బి చెన్నై పై 23-4 స్కోర్‌తో గెలుపొంది సెమీస్‌లో మహారాష్ట్ర చేతిలో 20-12 స్కోర్‌తో ఓటమి చెందిందన్నారు. తృతీయ స్థానానికి జరిగిన పోటీలో 6-4 స్కోర్‌తో హర్యానా పై సంచలన విజయం నమోదుచేసి కాంస్య పతకం చేజిక్కించుకుందన్నారు. పి.ఎల్ పి కుమార్, ఎస్ సురేష్‌కుమార్, ఎస్ కిరణ్‌కుమార్, డి రాజ్‌కుమార్, పి.సతీష్, జి.చిన్ని, ఎం.ముత్తు, జి.దేవేంద్ర, పి.రవిబాబు, ఏం.వీరయ్య, ఎన్.రాజా, కె.రమేష్, జి.సంతోష్, ఎస్.ఆదర్శ్, ఎస్.చంద్రమోహన్‌లు రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించి జట్టు విజయానికి కృషి చేశారన్నారు.

# సమస్యల పరిష్కారానికి సమర్థ నాయకత్వం ముఖ్యం

- ప్రతి విజయం వెనుకా దృఢమైన నాయకత్వం పాత్ర
- ఏపీ జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్





**విజయవాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** సమస్యల పరిష్కారానికి సమర్థ నాయకత్వం ముఖ్యమని.. సమర్థ నాయకత్వం ఉన్నప్పుడే సంఘాలు సవాళ్లను ఎదుర్కొని ముందుకు సాగగలవని.. చరిత్రలో ప్రతి విజయం వెనుక దృఢమైన నాయకత్వ ఉందన్న విషయాన్ని గుర్తించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అడుగులు వేయాలని ఏపీ జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ (ఏపీఎస్ ఆర్‌టీసీ) ఉద్యోగుల సంఘాల్లో కీలకమైన నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్‌ఎంయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల నాయకత్వ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి ఏపీ జేఏసీ చైర్మన్ ఎ.విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ నాయకత్వం అంటే కేవలం డిమాండ్లు సాధించడం మాత్రమే కాకుండా, ఉద్యోగులు, కార్మికులకు నమ్మకం కల్పించే బాధ్యత కూడా ఉందని అన్నారు. నిజాయితీ, మానవతా దృక్పథం, స్పష్టమైన దిశను చూపగల సామర్థ్యం ఉన్న నాయకత్వమే సమాజానికి అవసరమని స్పష్టం చేశారు. ఎవరూ పుట్టుకతోనే నాయకులు కారని.. అనుభవం, పరిస్థితులు, కృషి ద్వారా నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. కార్మికుల సంక్షేమం కోసం స్థాపించబడిన నేషనల్ మజ్దూర్ యూనియన్ లక్ష్యాలను సాధించడానికి నాయకులు నిర్మాణాత్మక వైఖరితో పనిచేయాలని పిలుపునిచ్చారు. నాయకుడిగా వేసే ప్రతి అడుగూ ఎంతో కీలకమని... అందుకే అడుగు అడుగునా స్పష్టమైన ప్రణాళిక, దిశానిర్దేశం చేసుకొని ముందుకు వెళ్లడం ముఖ్యమని.. అప్పుడే విజయాలను అందుకోగలుగుతామని, తద్వారా నాయకత్వంపై నమ్మకం పెంచుకొని మరిన్ని విజయాలు సాధించాలనే పట్టుదల నాయకుడిలో కలుగుతుందని పేర్కొన్నారు. ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏడు జిల్లాలకు సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, ఇంతకుముందే మూడు జోన్లలో శిక్షణ తరగతులు నిర్వహించామని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా తరగతులు పూర్తవుతాయని, మిగతా అన్ని ప్రాంతాలలో కూడా శిక్షణ తరగతులను సంతృప్తికరంగా పూర్తిచేశామన్నారు. ఇది నాయకులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని మున్ముందు భవిష్యత్తు నాయకత్వాన్ని తీర్చిదిద్దే విధంగా ఈ కార్యక్రమాలను రూపొందించామని, ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, అధ్యాపకులు, ఎన్జీవో నాయకులు వివిధ అంశాలలో నిపుణులై వారంతా పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులు పాటు జరిగే ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో నాయకత్వ లక్షణాలు, సంఘ నియమావళి, దేశ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, ఉద్యోగుల మీద వాటి ప్రభావం, ఆర్టీసీ పరిస్థితి, సంస్థ మనుగడకు నాయకులు, కార్మికులు అవలంబించాల్సిన విధానాలు తదితర అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఏడు జిల్లాలకు సంబంధించిన దాదాపు రెండు వందల మంది నాయకులు ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో పాల్గొంటారు. ఎన్ఎంయూ రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, ఎన్జీవో సంఘ ప్రధాన కార్యదర్శి డీవీ రమణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నగర శాఖ అధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్, వివిధ జిల్లాలకు చెందిన ఎన్ఎంయూ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్యాలయం - కట్టుబడిపాలెం
**జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.**

### టెండరు ప్రకటన

**తేది. 24-03-2026**

ఎన్.టిఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, కట్టుబడిపాలెం గ్రామ పంచాయతి నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను (2026-2027 ఆర్థిక సంవత్సరంనకు) అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు షెడ్యూల్‌లో చూపించిన ప్రకారం పనులు చేయుటకు గాను ది.30-03-2026వ తేది ఉదయం 11.30 గంటలకు సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయితీ కార్యాలయములో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారు స్వీకరించబడును. టెండర్ దాఖలు చేయువారు నిర్ణీత టెండర్లు రుసుము చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. అదే రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు అప్పటికి హాజరైన హాజరైన టెండర్ దారుల సమక్షములో సీల్డ్ టెండర్లు తెరువబడును. టెండర్ షరతులు ఇతర వివరములకు పంచాయితీ కార్యాలయం పనిచేయు వేళల యందు పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకోవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు - 09 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 9x500/- |
| 2) | మంచినీటి సరఫరా - 02 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 2x500/- |
| 3) | వీధి దీపములు రిపేరు - 01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

**సం/- దొంతాల సత్యవతి**, సర్పంచ్, గ్రామ పంచాయతీ, కట్టుబడిపాలెం, జి.కొండూరు మండలం.

**సం/- ఐ.రామచంద్రరావు**, కార్యదర్శి, గ్రామ పంచాయతీ, కట్టుబడిపాలెం, జి.కొండూరు మండలం.

## గ్రామ పంచాయితీ కార్యాలయం -వెల్లటూరు
**జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.**

### టెండరు ప్రకటన

**తేది. 24-03-2026**

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, వెల్లటూరు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 30-03-2026 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు - 09 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 9x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 06 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 6x500/- |
| 3) | వీధి దీపముల రిపేరు (ఎలక్ట్రీషియన్) - 01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |
| 4) | డ్రైవర్లు-2 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 2x500/- |
| 5) | నిచ్చెన కూలి-01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

**సం/- వేల్పూరి సుజానమ్మ**, సర్పంచ్, గ్రామ పంచాయతీ, వెల్లటూరు, జి.కొండూరు మండలం.

**సం/- ఐ.రామచంద్రరావు**, కార్యదర్శి, గ్రామ పంచాయతీ, వెల్లటూరు, జి.కొండూరు మండలం.

## గ్రామ పంచాయితీ కార్యాలయం -వెలగలేరు
**జి.కొండూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్.**

### టెండరు ప్రకటన

**తేది. 24-03-2026**

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, వెలగలేరు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది. 30-03-2026 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ. సంఖ్య | పని పేరు | కాలము | టెండరు ధరావత్తు |
|---|---|---|---|
| 1) | పారిశుధ్య పనులు - 04 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 4x500/- |
| 2) | ట్యాంకు ఆపరేటర్ - 02 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 2x500/- |
| 3) | వీధి దీపముల రిపేరు (ఎలక్ట్రీషియన్) - 01 | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | 1x500/- |

నోట్ :-
1. గతంలో గ్రామ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వబడును.
2. పంచాయితీ నిధులు నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును.

**సం/- యర్రగుంట మార్తమ్మ**, సర్పంచ్, గ్రామ పంచాయతీ, వెలగలేరు, జి.కొండూరు మండలం.

**సం/- ఎం.సరోజబాయి**, కార్యదర్శి, గ్రామ పంచాయతీ, వెలగలేరు, జి.కొండూరు మండలం.

## గ్రామ పంచాయతి కార్యాలయము - పైడూరుపాడు

### టెండరు ప్రకటన

**తేది. 24-03-2026**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పైడూరుపాడు గ్రామ పంచాయితీ నందు ఈ దిగువ నుదహరించిన పనులు కాంట్రాక్టు పద్ధతిపై నిర్వహించుటకు గాను ఒక సంవత్సరమునకు అనగా ది.01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయము నందు ది.30-03-2026 మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరు కాబడిన టెండరుదారుల సమక్షంలో పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు కొరకు కార్యాలయము పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం | పని పేరు | వ్యక్తులు | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|---|
| 1) | పారిశుధ్యపనులు వీధి దీపములు రిపేరు మరియు మంచినీటి సరఫరా పనులు | 7 | 01-04-2026 నుంచి 31-03-2027 | రూ.7X500/- |

గమనిక :-
1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయతి నిధులు లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును
3. టెండర్ నిర్వహించుటకు మరియు రద్దు చేయటకు గ్రామ పంచాయితి కి అధికారం కలదు

**సం/- శ్రీ వేముల సీతారామయ్య**, సర్పంచ్, గ్రామ పంచాయతి -పైడూరుపాడు

**సం/- శ్రీ పజ్జూరు వీరబాబు**, పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి -పైడూరుపాడు




ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ కార్యాలయం సిబ్బంది తో కలిసి చలివేంద్రం ప్రారంభించారు.
-జి.కొండూరు,మార్చి 23 (వార్తాప్రభ) :

## గ్రామ పంచాయితీ కార్యాలయం, కొంకేపూడి

### టెండరు ప్రకటన

**ఆర్.ఓ.సి.నెం. 3/2026** **తేది. 23.03.2026**

కృష్ణాజిల్లా, పెడన మండలం, కొంకేపూడి గ్రామ పంచాయితీలో ఒక సంవత్సర కాలం (2026-27) కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ఈ దిగువ పనులు చేయుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షరతులు, టెండరు షరతులు, ఇతర వివరములు కార్యాలయం పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును. సదరు టెండర్లు ది.28.03.2026 వ తేదీ శనివారం ఉదయం గం.12.00ని॥లకు వరకు ఈ దిగువ సంతకం చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదే రోజు మధ్యాహ్నం గం.1.00 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

| వ.నెం | పని వివరము | కాల పరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1) | ఎలక్ట్రీషియన్ గా పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 2) | ట్యాంక్ ఆపరేటర్‌గా పనిచేయుటకు ముగ్గురు వ్యక్తుల సేవలు (3) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |
| 3) | స్వీపర్లు/అటెండర్ పనిచేయుటకు ఒక వ్యక్తి సేవలు (1) | 01.04.2026 నుండి 31.03.2027 వరకు | రూ.1000/- |

నోట్ :-
1. గతంలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
2. పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు జరుపబడును

**సం/- శ్రీ దావు నాగ భైరవలింగం**, సర్పంచ్, గ్రామ పంచాయితీ -కొంకేపూడి

**సం/- శ్రీ యు ఎన్ వి రామకోటేశ్వరరావు**, కార్యదర్శి, గ్రామ పంచాయితీ -కొంకేపూడి

# వయోజన విద్య పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి
## -మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,మార్చి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి వయోజన విద్యా పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా పూల దండ వేసి నివాళులర్పించారు. 18 53 మార్చ్ 23న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన అమలాపురంలో నాటి బ్రిటిష్ ప్రభుత్వం స్థాపించిన ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించారు. 18వ శతాబ్దం సగ కాలం వరకు భారతదేశంలో నిండుగా పేదరికం ఆకలి బాధలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడేవారని ముఖ్యంగా రోడ్లు రవాణా సదుపాయాలు వైద్య సదుపాయం నీటి వనరులు పుష్కలంగా ఉండేవి కావని వ్యవసాయం పూర్తిగా వర్షాధారంతో కూడుకొని ఉండేదని పంట దైవాదీనంగా ఉంటూ వ్యవసాయ సాగు బడులు లేక గోదావరి తల్లికి ఆనకట్టలు లేక గంగా సముద్రం పాలై తుఫానులలో బ్రీతీలుతూ బాలింతలు చావులు శిశు మరణాలతో కొందరు అంటు వ్యాధులతో మరికొందరు లంకనాలతో ఉండుట తప్ప వైద్యం లేని రోజులని ఆనాటి ప్రజాపాలకులైన రాజులూ రారాజులు సామంతులు, సామ్రాట్లు నవాబులు వంటి వారు ప్రజలపై సుంకాలను మోపి ప్రజలను కొల్లగొట్టి కోటలు నిర్మించుట సైన్యమును పెంచి పోషించుతూ నిత్యం యుద్ధాలతో ఉండేవారని ప్రజల యోగక్షేమాలు పట్టించుకునే వారు కారని కులాధకృత అంటరానితనం అధికంగా ఉండేదని ఆనాడు భారత స్వతంత్ర సంగ్రామంలో భారత జాతి ఉద్ధరణకు తన వంతు ప్రయత్నంగా శెట్టిబలిజ సామాజిక వర్గంలో ఒక సైన్యాన్ని తయారు చేశారని అదే ఉద్యమాన్ని స్వాతంత్ర పోరాటంలో ప్రవేశపెట్టారని వయోజన విద్యను ప్రవేశపెట్టిన మహనీయుడు ఆయనని భారతదేశానికి ఆయన సేవలు మరపురానివి మరువలేనివి మహోన్నతమైనవని ఎమ్మార్వో అన్నారు.

# విపత్తులపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎన్డీఆర్ఎఫ్ బృందం







**జి.కొండూరు,మార్చి 23 (వార్తాప్రభ) :** విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్డీఆర్ఎఫ్ బృందం సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.మండల పరిధిలోని గంగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన సదస్సులో ఎన్డీఆర్ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, రిస్క్ కోర్స్ కె.వెంకటేశ్వర్లు విద్యార్థులకు విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఫస్ట్ ఎయిడ్ గురించి , సి పి ఆర్ ఏవిధంగా చేయాలి, భూకంపాలు, వరదలు, పిడుగుపాటు సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అలాగే వాటి నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి, ఎదుట వారికి ఎలా సాయం చేయాలనే అంశాలపై విద్యార్థులకు ప్రాక్టికల్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.నారాయణరావు, ఉపాధ్యాయ కార్యదర్శి పి.నాగరాజు పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# లైసెన్స్ లేని వాహనాలపై ఉక్కు పాదం: ఎస్సై వెంకటేశ్వర్లు



**రౌతులపూడి,మార్చి 23 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం బిబి పట్నం సెంటర్ లో ఎర్ర మట్టి భారీ వాహనాలను ఎస్సై వెంకటేశ్వర్లు డ్రైవర్లు లైసెన్సులు తనిఖీ చేసి, లైసెన్సు , రికార్డులు సక్రమంగా లేనివారి జరిమానాలు విధించారు.అలాగే సెల్ ఫోన్ తో డ్రైవింగ్ చేసిన వాళ్ళకి చలానాలు విధించడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామాలలో వాహనాలు నెమ్మదిగా నడపాలని వాహనాలలో పరిమితికి లోబడి లోడు ఉండేలా చూసుకోవాలని వాహనాలను పరిమితులకు లోబడి నడపాలని సూచించారు.ఎప్పటికప్పుడు వాహనాలను తనిఖీ చేస్తున్నామని ఎవరైనా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే అట్టి వాహనాలు సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని హెచ్చరించారు.

# బూరుగుపూడి గ్రామంలో ఉపాధి హామీ గ్రామసభ




**కిర్లంపూడి,మార్చి 23 (వార్తాప్రభ) :** కాకినాడజిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం ఉపాధి హామీ సోషల్ ఆడిట్ గ్రామసభ జరిగింది. ఈ సభ గ్రామ సర్పంచ్ ఆశపు రామలక్ష్మి బద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిఆర్పి ఎస్. విద్యాసాగర్ మాట్లాడుతూ2024 ఏప్రిల్ నెల ఒకటి నుంచి2025 మార్చి నెల 31వ తేదీ వరకు గ్రామ పంచాయతీ పరిధిలోని100 పనుల గాను వేతనాల రూపంలో 89 లక్షల 92 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, అలాగే పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన ఉపాధి హామీ నిధుల నుండి చేపట్టిన పనులకు 31 లక్షల 83 వేల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని అన్నారు. మే నెల నుండి ఓకే జాబ్ కార్డు పై ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నప్పటికీ వారందరికీ 125 రోజులు పని దినాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాఠం శెట్టి కృష్ణమూర్తి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. నాగమణి, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పాఠంశెట్టి వీరబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించండి...
## -ర్యాలీ నిర్వహించిన అభివృద్ధి కమిటీ



**పెడన,మార్చి 23 (వార్తాప్రభ) :** పట్టణంలోని హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి సహకరించాలంటూ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. గంగా పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి దేవాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు విరాళాలు ప్రకటించిన దాతలు తో ఈ ర్యాలీ జరిగింది. ఇక్కడ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆర్డిఓ నాగేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ కొండయ్య లకు అభివృద్ధి కమిటీ నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ స్మశానవాటిక అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎంపీ బాలసౌరి సహకారం తో త్వరలోనే కోటిన్నర నిధులు రానున్నాయని బీసీఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వేణుగోపాల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బళ్ల ప్రసాదు చందన నారాయణరావు కట్టా హేమ సుందర మూర్తి మట్టా రాధకృష్ణ మూర్తి కమ్మగంటి బాబు హన్ను పూలబాబు తదితరులు పాల్గొన్నారు

# కలంకారి కళాకారులకు డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణ




**పెడన,మార్చి 23 (వార్తాప్రభ) :** గుడూరు మండలంలోని కప్పలదొడ్డి గ్రామంలో వాసవ్య మహిళా మండలి హెచ్ సి ఎల్ ఫౌండేషన్ వారు కలంకారి కళాకారులకు డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా కళాకారులు తమ కలంకారి ఉత్పత్తులను ఆధునిక సాంకేతికత సహాయంతో విస్తృతంగా మార్కెట్ చేయడం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాకారులకు సోషల్ మీడియా వేదికలైన ఫేస్బుక్ , ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ మరియు యూట్యూబ్ ద్వారా తమ కలంకారి ఉత్పత్తులను ప్రచారం చేసే విధానం వివరించారు. మంచి నాణ్యతతో ఫోటోలు తీయడం, చిన్న వీడియోలు (రీల్స్) రూపొందించడం, సరైన హ్యాష్‌ట్యాగ్స్ ఉపయోగించడం, అలాగే కస్టమర్లతో ఆన్‌లైన్‌లో ఎలా మాట్లాడాలో ప్రాక్టికల్‌గా శిక్షణ ఇచ్చారు. అలాగే ఆధునిక సాంకేతికతలో భాగంగా చాట్ జీపీటీ వంటి కృత్రిమ మేధస్సు ఆధారిత టూల్స్ ఉపయోగం గురించి కూడా వివరించారు. కళాకారులు తమ ఉత్పత్తులకు ఆకర్షణీయమైన క్యాప్షన్లు, వివరణలు, సోషల్ మీడియా పోస్టులు తయారు చేసుకోవడానికి చాట్ జీపీటీ సహాయపడుతుందని తెలిపారు. దీనివల్ల మార్కెటింగ్ మరింత సులభంగా వేగంగా చేయవచ్చని అవగాహన కల్పించారు. ప్రస్తుతం డిజిటల్ మార్కెటింగ్ చేస్తున్న కలంకారి మహిళలతో వారు చేస్తున్న మార్కెటింగ్ అనుభవాలని పంచుకున్నారు, డిజిటల్ మార్కెటింగ్ ద్వారా స్థానికంగా తయారయ్యే కలంకారి వస్త్రాలను రాష్ట్రం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా కూడా పరిచయం చేయవచ్చని కార్యక్రమంలో వివరించారు. చేతితో తయారు చేసే ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెటింగ్‌లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి తమ ఉత్పత్తులను చేరవేసి ఆదాయం పెంచుకునే అవకాశాలు ఉన్నాయని కళాకారులకు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధి ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీర్ మనోజ్ హెచ్ సి ఎల్ వాలంటీర్లు నాగార్జున, బాల నరసింహారావు వాసవ్య మహిళా మండలి వాలంటీర్లు చేనేత కార్మికులు మరియు పుణ్యవతి కలంకారి కాలంకారులు, ఉత్పత్తి దారులు యక్కల పీతంబరాధరరావు శ్యామలరావు వ్యాపారావేత్తలు పాల్గొన్నారు.

# పరస్పర అంగీకారంతో ఇద్దరు లైనుమైన్లు బదిలీ - ఏఇ శ్రీహరి



**గుడివాడ,మార్చి 23 (వార్తాప్రభ) :** గుడివాడ విద్యుత్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న నందివాడ లైన్‌మెన్ అశోక్ గుడివాడ వచ్చేందుకు, గుడివాడ లైన్‌మన్ శ్రీనివాస్‌లు పరస్పర అంగికారంతో బదిలీ అయినట్లు నందివాడ విద్యుత్ ఏఇ ఎల్.శ్రీహరి తెలిపారు. సోమవారం స్థానిక ఏలూరురోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో నందివాడ, గుడివాడ లైనుమైన్లు ట్రాన్స్‌ఫర్‌ల సందర్భంగా విద్యుత్ సిబ్బంది, అధికారులు సమక్షంలో ఏఇ శ్రీహరి ట్రాన్ఫర్ సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ యూనియన్‌ల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్
## -ఎంపీపీ గరుడ ప్రసాద్



**కృత్తివెన్ను,మార్చి 23 (వార్తాప్రభ) :** గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ వ్యవస్థ కీలకమని కృత్తివెన్ను ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలో ఉన్న 16 పంచాయతీల సర్పంచులను సోమవారం ఎంపీపీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ వ్యవస్థలో తొలి మెట్టు గ్రామ సర్పంచ్ అని పేర్కొన్నారు. ప్రజల చేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడి, గ్రామంలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరమే లక్ష్యంగా పనిచేసే గౌరవప్రదమైన హోదా మరియు గ్రామ ప్రథమ పౌరుడు గా సర్పంచ్ వ్యవస్థ కొనసాగుతుందన్నారు. ఐదేళ్ల కాలంలో ప్రజా సమస్యలను పరిష్కరించి, ప్రజల మన్నలను పొందారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ జడ్పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188